నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
నిజామాబాద్-కామారెడ్డి
మంగళవారం | ఫిబ్రవరి 13, 2024 | www.navatelangana.com

పెండింగ్ బిల్లులు చెల్లించండి

• కలెక్టర్‌ను కలిసిన మాజీ సర్పంచులు

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్


వినతిపత్రం అందజేస్తున్న మాజీ సర్పంచ్‌లు

తమ హయాంలో చేపట్టిన పనులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలంటూ సోమవారం నాగిరెడ్డిపేట్ మండల మాజీ సర్పంచులు కామారెడ్డి జిల్లా కలెక్టర్ వి జితేష్ పాటిల్‌ను సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. తాము సర్పంచ్‌గా విధులు నిర్వర్తించినప్పుడు గ్రామాల్లో పలు రకాల పనులు చేపట్టామని, వాటికి సంబంధించిన ప్రభుత్వం నుంచి బిల్లులు రావాల్సి ఉందని బిల్లులు వచ్చే విధంగా చూడాలని కలెక్టర్‌కు విన్నవించారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో సర్పంచ్ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు కృష్ణ, శ్రీనివాస్, కిరణ్, సాయిలు, వెంకట్రామిరెడ్డి, తదితరులు ఉన్నారు.

జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్‌గా డాక్టర్ రాంసింగ్

నవతెలంగాణ-కామారెడ్డి


బాధ్యతలు స్వీకరిస్తున్న రాంసింగ్

కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఐసీయూలో జరిగిన సంఘటనపై రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. ఇన్‌చార్జి సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న విజయలక్ష్మిని తొలగించి రామ్‌సింగ్‌ను నియమించింది. సోమవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్లక్ష్యం, శానిటేషన్ సిబ్బంది సరిగా పనిచేయకపోవడం తదితర విషయాలపై నిర్లక్ష్యం వల్లనే ఇవి జరిగాయని నిర్ధారించినట్లు సమాచారం.

• నిధులు లేక వారోత్సవాలు వెలవెల
• ఉన్న సిబ్బందితోనే మమ మనిపిస్తున్న వైనం
• ప్రత్యేకాధికారులకు చెక్ పవర్ బాధ్యత ఇంకా రాలే
• నామ్ కే వాస్తేగా ప్రత్యేకాధికారుల పాలన





పారిశుద్ధ్యం.. తూతూమంత్రం

చెత్తరహిత గ్రామాలుగా తీర్చిదిద్దడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 7వ తేదీ నుంచి 14 వ తేదీ వరకు గ్రామాల్లో ప్రత్యేక పారిశుధ్య వారోత్సవాలు నిర్వహించాలని ప్రత్యేకాధికారులను ఆదేశించింది. దీంతో తొలి రోజు గ్రామ పంచాయతీ ఇంచార్జి ప్రత్యేకాధికారులు ఆద్వర్యంలో హడావుడిగా పారిశుధ్య వారోత్సవాలను ప్రారంభిచారు. అంత వరకు బాగానే ఉన్నా.. ఆ తర్వాతే అసలు సమస్యలు ముందుకు వస్తున్నారు. ప్రత్యేకాధికారులకు వారి పనులరీత్యా అందుబాటులో లేకుండాపోతున్నారు. దాంతో పంచాయతీ కార్యదర్శులు పంచాయతీ సిబ్బందితో పనులు చేయిస్తున్నారు. పారిశుధ్య వారోత్సవాలు ఉన్నట్లు ఎలాంటి ప్రచారం లేకపోవడం, గ్రామస్తులకు సైతం అవగాహన లేకపోవడంతో పారిశుధ్య వారోత్సవాల సందడి కనిపించడం లేదు.

-నవతెలంగాణ, బోధన్

చెక్ పవర్ బాధ్యతలెప్పుడో..

నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా 530 గ్రామపంచాయతీలున్నాయి. ఈ ఏడాది జనవరి 31తో జీపీ సర్పంచ్, పాలకవర్గాల పదవీ కాలం పూర్తవడంతో ఫిబ్రవరి 2వ తేదీ నుంచి ప్రత్యేకాధికారుల పాలన పంచాయతీల్లో షురూ అయింది. మేజర్ గ్రామ పంచాయతీలకు గజిటెడ్ అధికారులు, చిన్న చిన్న గ్రామాలకు నాన్ గెజిటెడ్ అధికారును గ్రామ ప్రత్యేకాధికారులుగా నియమించింది. దాంతో వారు వారి విధులతో పాటు గ్రామా పంచాయతీ నిర్వహణ చూసుకోవలసి వస్తుంది. అలాగే ప్రత్యేక అధికారుల పాలన వచ్చి పది రోజులయిన గ్రామ ప్రత్యేక అధికారులకు, గ్రామ పంచాయతీ కార్యదర్శికి ప్రభుత్వం చెక్ పవర్ బాధ్యతలు ఇవ్వలేదు. దాంతో గ్రామాలలో చేపట్టే పనులకు ఖర్చు చేయడానికి నిధులు లేక ఇబ్బందులు పడుతున్నారు. దాంతో గ్రామాల ప్రత్యేక అధికారుల పాలన నామమాత్రంగా మారింది. ఇప్పటివరకు ప్రభుత్వం వారికి ఎలాంటి అధికారం ఇవ్వకపోవడంతో అధికారులు నామమాత్రంగా విధులు నిర్వహిస్తున్నారు. దాంతో కాలనీ సమస్యలు ఎవరి పరిష్కరిస్తారోనని కాలనీవాసులు ఎదురుచేస్తున్నారు.

ఎక్కడి చెత్త అక్కడే..

గ్రామాలలో ఈనెల ఏడవ తేదీ నుంచి ప్రారంభించిన పారిశుధ్య వారోత్సవాలు నిస్తేజంగా మారాయి. నిధులు లేక, నిధులు ఖర్చు చేసే అధికారం లేక గ్రామ ప్రత్యేక అధికారులు గ్రామపంచాయతీ కార్యదర్శులు నామ్ కే వాస్తేగా మారారు. దాంతో పారిశుధ్య వారోత్సవాలలో భాగంగా గ్రామాలను పూర్తిగా పారిశుధ్య నిర్వహణ చేయడానికి కూలీలను పెట్టుకోలేక నిధులు వినియోగించే అధికారం లేక మిన్నకుండిపోతున్నారు. కొన్ని చిన్న గ్రామపంచాయతీలలో ఒకరు ఇద్దరు మాత్రమే పారిశుధ్య కార్మికులు ఉండడంతో వారు రోజువారి నిర్వహించే పనులను అనగా రోడ్ల చెత్త తొలగించడానికే సరిపోతున్నారు. మురికి కాలువలు ఎప్పుడోఒకసారి శుభ్రం చేస్తున్నారు. దాంతో కాలనీలలో ఒకచోట చెత్త తీస్తే ఒక చోట పేరుకుపోతుంది. పెద్ద పెద్ద గ్రామ పంచాయతీలలో సైతం ఐదుగురు ఏడుగురు మాత్రమే ఉండడంతో ఎప్పుడు వారు గ్రామపంచాయతీ పరిసరాలను శుభ్రం చేయడానికి పనిచేస్తున్నారు. ప్రతి కాలనీలో చెత్త పేరుకుపోయి కాలనీలలో చెత్తాచెదారం దర్శనమిస్తున్నాయి. ఎక్కడికక్కడే చెత్త, చెదారం పేరుకుపోవడంతో దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. దాని ఫలితంగా కాలనీవాసులు జ్వరాలబారిన పడుతున్నారు.

ప్రత్యేక అధికారులకు చెక్ పవర్ అధికారం కల్పించాలి

సింగడి పాండు. బీఎస్పీ జిల్లా అధ్యక్షులు



ప్రభుత్వం గ్రామాలలో ప్రత్యేక అధికారుల పాలన తీసుకొచ్చినా.. సదరు అధికారులకు ఇంకా చెక్‌పవర్ ఇవ్వకపోవడం దారుణం. గ్రామ పంచాయతీల నిర్వహణకు, పారిశుధ్య వారోత్సవాలకు నిధులు మంజూరు చేయకపోవడం వారికి చెక్ పవర్ అధికారం ఇవ్వకపోవడం వారు ఏ విధంగా పని చేస్తారో ప్రభుత్వానికే తెలవాలి. గ్రామాలలో పారిశుధ్య కార్యక్రమాలు సక్రమంగా జరగక కాలనీలలో దోమలు ఎక్కువగా పెరిగాయి. దాంతో పిల్లలు, పెద్దలు జ్వరాలతో బాధపడుతున్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ప్రత్యేక అధికారులకు చెక్ పవర్ అధికారం కల్పించాలి.

ఆశీర్వదించే మేము పిల్లలను కిడ్నాప్ చేస్తామా..?

• సమాజంలో ఇప్పటికే మాపై చిన్నచూపు.. మరింత దుష్ప్రచారం చేయొద్దు : ట్రాన్స్‌జెండర్‌ల విజ్ఞప్తి


తమ గుర్తింపు కార్డులు చూపుతున్న ట్రాన్స్‌జెండర్‌లు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

రోడ్డుపై చిన్న పిల్లలు కనిపిస్తే ఆశీర్వదించి వెళ్లేవాళ్లమని, అలాంటి తాము పిల్లలను కిడ్నాప్ చేస్తామా..? అని ట్రాన్స్‌జెండర్‌లు ప్రశ్నించారు. ఇప్పటికే తమకు సమాజంలో చిన్నచూపు ఉందని, అలాంటి తమపై పిల్లలు ఎత్తుకుపోయే వాళ్లమని దుష్ప్రచారం చేయొద్దంటు విజ్ఞప్తి చేశారు. సోమవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాన్స్‌జెండర్స్ రక్ష, జరీనా, శ్యామల మాట్లాడారు. తాము పిల్లలను ఎత్తుకుపోతున్నట్టు సోషల్ మీడియాలో వస్తున్న పుకార్లలో వాస్తవం లేదని, రోడ్డు పై చిన్న పిల్లలు కనిపిస్తే ఆశీర్వదించి వెళతాం అని అన్నారు. ఆర్మూర్, రుద్రూర్‌లలో సోషల్ మీడియాలో తమపై కొందరు కావాలని దుష్ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే తమపై సమాజంలో చిన్నచూపు ఉందని, ఇలాంటి పుకార్లు వదంతులు చేయడం వలన ప్రజలు మమ్మల్ని మరింత అసహించుకునే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. దయచేసి తమపై లేని పోని ఆరోపణలు చేయడం సరి కాదని అన్నారు. 'ఇప్పటికీ మేము సమాజంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. ఎవ్వరూ ఉద్యోగాలు ఇవ్వక పోవడంతో బిక్షాటన చేస్తూ పొట్టపోసుకుంటున్నాం. ఇలా పుకార్లు చేయడం వల్ల మా బతుకులు అగమ్యగోచరంగా మారనుందని' వాపోయారు. షాపింగ్ మాల్స్, దుకాణాల ఓపెనింగ్‌లలో వారు ఇచ్చినది తీసుకొని వారు చల్లగా ఉండాలని ఆ దేవున్ని ప్రార్థించి, అందరి మేలు మాత్రమే కోరుకుంటామని, అడుక్కుని తిని బతికే తమపై కావాలని కొందరు ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. తామందరికీ ట్రాన్స్ జెండర్‌గా గుర్తింపు కార్డులు ఉన్నాయని అన్నారు. ట్రాన్స్ జెండర్స్ కాని వారు ఎవరైనా మా చుట్టుపక్కల కనిపిస్తే మేమే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి వారిని అప్పగిస్తామని అన్నారు. నిజామాబాద్ జిల్లా ప్రజలు అర్థం చేసుకొని అందరితో పాటు తాము బతికేలా అవకాశం కల్పించాలని కోరారు. ఈ మీడియా సమావేశంలో హారతి, గంగా, ప్రియా, ప్రజ్ఞా, అలకనంద తదితర ట్రాంజెండర్లు పాల్గొన్నారు.

బీఎల్‌టీయూ నుంచి సీఐటీయూలో బీడీకార్మికుల చేరిక

నవతెలంగాణ-నందిపేట్


సీఐటీయూలో చేరుతున్న కార్మికులకు కండువా వేస్తున్న నూర్జహాన్

నందిపేట్ మండలం దేశాయి బీడీ ప్యాకర్స్ కార్మికులు బీఎల్‌టీయూ నుంచి తెలంగాణ బీడీ అండ్ సిగార్స్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ)లో యూనియన్ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ సమక్షంలో సోమవారం చేరారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడుతూ.. నిజామాబాద్ జిల్లా లో బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమం కోసం సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ బీడీ అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాజీలేని పోరాటం చేస్తున్నట్టు తెలిపారు. ఆ పోరాటాలకు ఆకర్షితులై సీఐటీయూలో కార్మికులు చేరినట్టు తెలిపారు. బీడీ యజమాన్యం నుండి ఎలాంటి సమస్యలు వచ్చినా కార్మికుల పక్షంలో ఉండి పోరాడే సంఘం కేవలం సీఐటీయూ అని స్పష్టంచేశారు. నిరంతరం ప్రజా, కార్మికుల సమస్యలపై సీఐటీయూ రాజీలేని పోరాటాలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మెలో బీడీ పరిశ్రమలో పనిచేసే కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సయ్యద్ పాష, ఏ సాగర్, దత్త్రాత్రి, సిహెచ్ గోవర్ధన్, డి ప్రసాద్, టి గంగాసాయిలు, డి నవీన్. రుక్మన్న వి సాయిలు ,బి భూమయ్య, నరసయ్య తదితరులు సీఐటీయూలో చేరిన వారిలో ఉన్నారు.

మోడీ హయాంలో అవినీతి రహిత పాలన : ఎంపీ

నవతెలంగాణ-బోధన్

దేశంలో అవినీతి రహిత పాలన అందిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీని కొంతమంది మతతత్వ నాయకుడని, మతత రాజకీయాలు చేస్తున్నారని విమర్శిస్తున్నారని అది సమంజసం కాదని ఎంపీ అరవింద్ అన్నారు. సోమవారం ఆయన బోధన్ పట్టణంలోని శివాలయం సమీపంలో గల గోశాలను సందర్శించారు. శిథిలావస్థకు చేరిన దేవాలయాల పునరుద్ధరణకు తనవంతు కృషి చేస్తానని అన్నారు. ఆయన వెంట బిజెపి రాష్ట్ర నాయకులు మోహన్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు బాలరాజ్, జిల్లా నాయకులు సుధాకర్‌చారి, స్థానిక కౌన్సిలర్ వినోద్, గోశాల నిర్వహణ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

తప్పొకరిదైతే.. శిక్ష మరొకరికా?

• ప్రభుత్వ ఆస్పత్రిలో నల్ల బ్యాడ్జీలతో స్టాఫ్ నర్సుల నిరసన



ఆస్పత్రి ఎదుట నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేస్తున్న స్టాఫ్ నర్సులు

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి జిల్లా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ స్టాఫ్ నర్సులు ఆస్పత్రి ముందు నల్ల బ్యాడ్జీలతో తమ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోగిపై ఎలుక దాడికి సంబంధించి ఎక్కడా స్టాఫ్ నర్స్ మంజుల పొరపాటు లేదనీ, ఆస్పత్రిలోని వార్డులలో ఎలుకలు, కీటకాలు, జంతువుల మూలాన జరిగే అవాంఛనీయ ఘటనలకు పూర్తిగా పారిశుద్ధ్యం, పెస్ట్ కంట్రోల్ విభాగం విధుల లోపంగా జరిగితే వారిని శిక్షించకుండా స్టాఫ్ నర్స్ గా విధులు నిర్వహిస్తున్న మంజులను సస్పెండ్ చేయడం సరైనది కాదని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి స్టాఫ్ నర్స్ లందరూ సోమవారం ఆస్పత్రి ముందు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేశారు. ఆస్పత్రిలో పారిశుద్ధ్యం, ఇతర క్రిమి కీటకాల సంహరణ పూర్తిగా పెస్ట్ కంట్రోల్ మరియు శానిటేషన్ విభాగానిదని తెలిపారు. ఇటీవల జరిగిన నర్సింగ్ ఆఫీసర్ రిక్రూట్మెంట్‌లోనే ఆమె కొత్తగా జాయిన్ అయ్యారని, ఘటన చోటుచేసుకున్న వార్డుకు ఒకరోజు రిలీవర్ గా విధులు మాత్రమే నిర్వహించినట్టు తెలిపారు. వీటిని పరిగణలో తీసుకోకుండా విచారణ జరపకుండా కేవలం మూడు రోజుల క్రితం విధుల్లో చేరిన స్టాఫ్ నర్స్‌ను సస్పెండ్ చేయడం అన్యాయమన్నారు. కొత్తగా రిక్రూట్మెంట్ అయిన మా స్టాఫ్ నర్స్‌ను సస్పెన్షన్ నుండి మినహాయించాలని కోరారు.

కామారెడ్డి జెడ్పి సీఈవో, డీఆర్డీవో బదిలీ

నవతెలంగాణ-కామారెడ్డి


సాయగౌడ్


సాయన్న

రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా జిల్లా పరిషత్ సీఈవోలను, ఉపాధి హామీ పథక డిఆర్‌డిఓ లను బదిలీ చేస్తూ సోమవారం ఉత్తర్వులను జారీ చేసింది. కామారెడ్డి జిల్లాలో జెడ్పి సీఈఓ సాయగౌడ్, డిఆర్‌డిఓ సాయన్న ఇద్దరు బదిలీ అయ్యారు. కామారెడ్డిలో ఇప్పటివరకు జెడ్పిసిఈఓగా పనిచేసిన సాయగౌడ్‌ను డిఆర్డిఓగా నిజామాబాద్ బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో నిజామాబాద్‌లో జడ్పీ సీఈవోగా విధులు నిర్వహించిన బి చందర్ కామారెడ్డి జెడ్పి సీఈవోగా రానున్నారు. కామారెడ్డిలో ఇప్పటివరకు డిఆర్డివోగా విధులు నిర్వహించిన సాయన్న, ఆదిలాబాద్ కు డి ఆర్ డి ఓ గా బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో మేడ్చల్ మల్కాజ్‌గిరి డిఆర్డిఓగా విధులు నిర్వహించిన పద్మజారాణి కామారెడ్డి డిఆర్‌డిఓగా బదిలీపై రానున్నారు. కామారెడ్డికి అడిషనల్ డిఆర్డిఓ గా రంగారెడ్డిలో ఎంపీడీవో, అడిషనల్ డిఆర్డిఓగా విధులు నిర్వహించిన వామనరావు రానున్నారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో 18న పది విద్యార్థులకు ప్రతిభ పరీక్ష

• ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ముదాం అరుణ్ కుమార్

నవతెలంగాణ-కామారెడ్డి



మాట్లాడుతున్న అరుణ్‌కుమార్

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో ఈనెల 18 వ తేదీన ఆదివారం 10 వ తరగతి విద్యార్థులకు ప్రతిభా పరీక్ష నిర్వహించనున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ముదాం అరుణ్‌కుమార్ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. జిల్లా కేంద్రంలోని శ్రీ సాందీపని జూనియర్ కళాశాలలో ప్రతిభాపరీక్ష ఉంటుందన్నారు. త్వరలో జరగనున్న పబ్లిక్ పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేసేందుకు పదవ తరగతి విద్యార్థులకు జిల్లా మండల స్థాయి టాలెంట్ టెస్టులను నిర్వహిస్తున్నామని అన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారానికై నిరంతర పోరాటాలతో ముందుకు వెళుతున్న ఎస్ఎఫ్ఐ విద్యార్థుల చదువుల్లోనూ ముందుండాలని కోరుకుంటూ ప్రతిభ పరీక్ష నిర్వహి స్తుందని కావున విద్యార్థు లు అందరూ ఈ పరీక్ష సద్వినియోగం చేసుకొని తమలో ఉన్న ప్రతిభను పరీక్షించుకోవాలని అన్నారు. ఈ ప్రతిభ పరీక్ష రాయాలనుకున్న విద్యార్థులు 9949054929, 7036553043 నెంబర్‌లకు ఫోన్ చేసి తమ వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రతిభ చాటిన విద్యార్థులకు తగు బహుమతులు అందజేయనున్నట్టు తెలి పారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంతోష్, సమీర్, నితిన్, అరవింద్ పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించండి

• డీఈవోకు మధ్యాహ్న భోజన కార్మికుల వినతి


దీఈవోకు వినతిపత్రం అందజేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

నవతెలంగాణ-లింగంపేట్

ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లును సకాలంలో అందించాలని జిల్లా విద్యాధికారి రాజుకు సోమవారం లింగంపేట్ మండల మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు. గత ఎనిమిది నెలలుగా మధ్యాహ్న భోజనం ఏజెన్సీ కార్మికులకు బిల్లులు రాకపోవడంతో అప్పుల పాలు కావాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కోడి గుడ్డు ధర 5 రూపాయలకు ఉండేదని ప్రస్తుతం ఏడు రూపాయలకైందన్నారు. గుడ్డు ధర పెంచి ఇవ్వాలని, అదే విధంగా నిత్యావసర సరుకుల ధరలు పెరిగాయని, వాటికి అనుగుణంగా చెల్లించాలని కోరారు. ప్రతి నెల పదో తేదీ లోగా బిల్లులు చెల్లించాలని కోరారు. పెండింగ్ బిల్లులు చెల్లించకుంటే నేటి నుంచి నిరవధిక సమ్మె నిర్వహిస్తామని వారు విద్యాధికారికి ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ నివేదికను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని ఆయన కార్మికులకు హామీ ఇచ్చారు. వినతిపత్రం సమర్పించిన వారిలో లక్ష్మి, సురేష్, శివయ్య, రాజు, మధ్యాహ్న భోజనం ఏజెన్సీ కార్మికులు పాల్గొన్నారు.

వలస కార్మికుల పిల్లలకు ప్రత్యామ్నాయ పాఠశాల

వలస కార్మికుల పిల్లల కోసం ప్రత్యామ్నాయ పాఠశాల ఏర్పాటు చేసినట్టు జిల్లా విద్యాధికారి రాజు తెలిపారు. సోమవారం లింగంపేట్ మండలంలోని ముస్తాపూర్ గ్రామంలో ఇటుక బట్టీల్లో పనిచేసే ఇతర రాష్ట్రాలకు చెందిన వలస కార్మికుల పిల్లల చదువుల కోసం ప్రత్యామ్నాయ పాఠశాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన వరుస కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇతర ప్రాంతాల నుండి ఇతర రాష్ట్రాల నుండి బతుకుదెరువు కోసం వలస కార్మికుల పిల్లలు అర్ధాంతరంగా చదువులు మాని ఈ ప్రాంతానికి రావడంతో వారి భాష ఆధారంగా విద్యాబోధన చేపడుతున్నట్టు తెలిపారు. అనంతరం వారికి పాఠ్యపుస్తకాలను అందజేశారు. తాత్కాలికంగా బడి మానేసిన విద్యార్థులకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు. బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలని, వారిచేత ఇతర పనులు చేయిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట ఎంఈవో రామస్వామి, సిఆర్‌పి విజయ్, ఇటుక బట్టి నిర్వాహకులు సంజీవ్, అర్షద్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


ఇటుక బట్టీ కార్మికులకు ప్రత్యామ్నాయ పాఠశాల ప్రారంభించిన డీఈవో

స్కూల్‌కు ముక్కిపోయిన బియ్యం

• మధ్యాహ్న భోజనానికి దూరమైన విద్యార్థులు

నవతెలంగాణ-ఎడపల్లి



స్కూల్‌కు ముక్కిపోయిన బియ్యం సరఫరా చేయగా.. వంట చేసిన తర్వాత దుర్వాసన రావడంతో విద్యార్థులు మధ్యాహ్న భోజనానికి దూరం అయ్యారు. ఈ ఘటన నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ తెలుగు మీడియం స్కూల్లో సోమవారం చోటుచేసుకుంది. ఈ స్కూల్లో మొత్తం 225 మంది విద్యార్థులు చదువుతున్నారు. మధ్యాహ్నం వండిన భోజనాన్ని ఉపాధ్యాయులు పరిశీలించగా.. దుర్వాసన రావడంతో పిల్లలు అస్వస్థతకు గురికావొద్దనే ఉద్దేశ్యంతో వారిని భోజనానికి ఇండ్లకు పంపించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయిలు ఎడపల్లి ఎంఈవో రామారావుకు, సివిల్ సప్లయ్ ఎంఎల్ఎస్ పాయింట్ అధికారులకు ఫిర్యాదు చేశారు. పిల్లలను తినే స్కూళ్లో ఇలాంటి ముక్కిపోయిన దుర్వాసన గల బియ్యం సరఫరా చేస్తే.. వారు తిని అస్వస్థతకు గురవుతే ఎలా అని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.

అదనపు కలెక్టర్‌గా కిరణ్ కుమార్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ


కలెక్టర్‌ను కలిసిన అదనపు కలెక్టర్

నిజామాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ గా (రెవెన్యూ) ఎస్.కిరణ్ కుమార్ సోమవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు ఆయన కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతును, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు అదనపు కలెక్టర్‌కు స్వాగతం పలికి, పరిచయం చేసుకున్నారు. నిజామాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ గా కొనసాగిన పి.యాదిరెడ్డిని బదిలీ చేస్తూ, ఆయన స్థానంలో ఎస్.కిరణ్ కుమార్ ను నిజామాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ గా ప్రభుత్వం ఇటీవలే పోస్టింగ్ కల్పించింది.

విద్యార్థులకు పరీక్ష అట్టలు పంపిణీ



నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందల్‌వాయి మండలంలోని ఎల్లారెడ్డిపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదోతరగతి విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్వర్యంలో పరీక్ష అట్టలను సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిసిసి డెలిగేట్ సుధాకర్, సీనియర్ నాయకులు కర్స మోహన్, ఎన్ఎస్‌యుఐ రూరల్ కన్వీనర్ ఆశిష్ మాట్లాడుతూ.. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి షష్ఠి పూర్తి సందర్భంగా వచ్చే నెలలో జరిగే పదోతరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు పరీక్ష అట్టలను పంపిణీ చేసినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

పశువులకు గొంతువాపు టీకాలు



నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణ వెటర్నరీ హాస్పిటల్ పరిధిలో పశువులకు గొంతువాపు నివారణ టీకాలను 146 పశువులకు అందజేసినట్టు పట్టణ పశు వైద్యాధికారి జియాయుద్దీన్ సోమవారం తెలిపారు. పశువులు ఉదయం మేత కొరకు బయటకు వెళ్లడం వలన హాస్పిటల్ తొందరగా తెరవాలన్న రైతుల విజ్ఞప్తి మేరకు హాస్పిటల్ ఉదయం 8.00 గంటలకు తెరుస్తున్నామని పేర్కొన్నారు. కావున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ రోజాశ్రీ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నవతెలంగాణ-భీంగల్

మండలంలోని మెండోరా గ్రామ శివారులో రోడ్డు ప్రమాదంలో గాయాలపాలైన ఇట్టంపేట రాజన్న (49) అనే వ్యక్తి మృతి చెందినట్లు ఎస్సై హరిబాబు తెలిపారు. మెండోరా గ్రామానికి చెందిన మృతుడు అదే గ్రామానికి చెందిన సాజిద్ అనే వ్యక్తి బైక్‌పై వెనకాల కూర్చుని వస్తుండగా గ్రామ శివారులోని మల్లన్నగుడి వద్ద సాజిద్ అతివేగంగా నడుపుతూ చెట్టును ఢీకొట్టడంతో వెనకాల కూర్చున్న రాజన్నకు చాతిపై తీవ్ర గాయాలవడంతో మృతి చెందాడు. మృతుని కుమారుడు వినీత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

నిషేధిత నాటుబాంబులు, నాటు తుపాకులు ఉన్న వ్యక్తి రిమాండ్

నవతెలంగాణ-గాంధారి

గాంధారి మండలంలోని రాంపూర్ గడ్డకు చెందిన పల్లెపు హనుమంతు నుంచి నిషేదిత నాటుబాంబులు, నాటు తుపాకులు స్వాధీనం చేసుకొని ఆయనను రిమాండ్ చేసినట్టు అటవీశాఖ అధికారులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. అడవి జంతువులను వేటాడుతున్నాడని అటవీశాఖ అధికారులకు సమాచారం రావడంతో రాంపూర్ గడ్డ శివారులో సోదాలు జరుపుతుండగా పల్లెపు హనుమంతు, వడ్డే హనుమంతు అటవీ శాఖ అధికారులను చూసి పారిపోగా వారిని పట్టుకున్నారు. వారు నివసించే రేకుల ఇంట్లో సోదాలు జరపగా రెండు నాటు తుపాకీలు, 15 నాటు బాంబులు దొరకడంతో, ఫారెస్ట్ అధికారులు పోలీస్ స్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నేరసుడైన పల్లెపు హనుమంతును జ్యూడిషల్ రిమాండ్‌కు పంపినట్టు గాంధారి ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు.

నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే చర్యలు

- ఎస్ఐ రాజశేఖర్
- నాలుగు ద్విచక్ర వాహనాల సీజ్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని కమ్మర్‌పల్లి ఎస్ఐ రాజశేఖర్ అన్నారు. సోమవారం సాయంత్రం మండల కేంద్రంలో 63వ నంబర్ జాతీయ రహదారిపై వాహనాల తనిఖీని నిర్వహించారు. వాహనాల తనిఖీ సందర్భంగా నంబర్ ప్లేట్ లేని నాలుగు ద్విచక్ర వాహనాలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే చట్టరీత్యా చర్యలు తప్పవన్నారు. వాహనదారులు తమ వాహనాలకు నంబర్ ప్లేట్ ఉండేలా చూసుకోవాలన్నారు. అంతేకాకుండా వాహనానికి సంబంధించిన పత్రాలతో పాటు, డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్ తప్పనిసరిగా ఉండాలన్నారు. లేని పక్షంలో వాహనాలను సీజీ చేసి కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ తెలిపారు.

బదిలీపై వెళ్తున్న ఎంపీడీవోకు సన్మానం



ఎంపీడీవోను సన్మానిస్తున్న పలువరు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా విధులు నిర్వహించి బదిలీల్లో భాగంగా కామారెడ్డికి వెళ్తున్న టీపీఎస్ గోపి బాబును మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గద్దె భూమన్న, తాజా మాజీ సర్పంచ్‌లు, కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో టీపీఎస్ గోపి బాబు మాట్లాడుతూ.. గత 19 నెలల క్రితం ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి నేటి వరకు తోటి సిబ్బంది గ్రామాల, మండల అభివృద్ధికి తనకు సహాయ సహకారాలు అందజేశారని అది ఎన్నటికీ మరిచిపోలేనని అన్నారు. కార్యాలయ సిబ్బంది మాట్లాడుతూ.. ఎంపీడీవోగా చేరిన నాటి నుంచి నేటి వరకు అందరితో కలిసి మెలిసి ఉంటూ మండలాన్ని అభివృద్ధికి చేయించారని పేర్కొన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఎంపీఓ శ్రీనివాస్‌గౌడ్, సూపరింటెండెంట్ నివేదిత, కార్యదర్శిలు కిషన్‌రావు, కవిత, ఏపీఎం నాగరాజ్, ఎపిఓ సుధాకర్‌తో పాటు పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గృహజ్యోతి పథకంపై అవగాహన

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని 35 వార్డులో మున్నూరు కాపు బాజన్న గైని సంఘంలో విద్యుత్ అధికారులు సోమవారం గృహజ్యోతి పథకానికి సంబంధించి వినియోగదారుల నుంచి సమాచారం సేకరించటంతో పాటు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏడిఈ శ్రీధర్ మాట్లాడుతూ.. గృహజ్యోతి పథకం అమలుకు రేషన్‌కార్డ్, ఆధార్‌కార్డ్, ప్రజాపాలన రసీదు మొబైల్ నెంబర్ అనుసంధానం చేయాలని కోరారు. కార్యక్రమంలో విద్యుత్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఐక్యతా జాతీయ మహాసభలను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

దేశంలోని 14 రాష్ట్రాల్లో విస్తరించి పిసిసి, సిపిఐ, ఎంఎల్, సిపిఐ, ఎంఎల్ ప్రజాపంథా, సిపిఐ ఎంఎల్ రివల్యూషనరి ఇన్సియేటివ్, మూడు విప్లవ కమ్యూనిస్టు పార్టీల విలీనమై సిపిఐ, ఎంఎల్ మాస్ లైన్ పార్టీగా ఏర్పడుతున్న సందర్భంగా 2024 మార్చి 3,4,5 తేదీల్లో ఖమ్మంలో జరిగే ఐక్యతా జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐఎంఎల్ ప్రజాపంథా డిచ్‌పల్లి, ఇందల్‌వాయి మండలాల కార్యదర్శి మురళి పిలుపునిచ్చారు. సోమవారం ఇందల్‌వాయి మండల కేంద్రంలో ఖమ్మంలో జరగబోయే సిపిఐఎంఎల్ మాస్‌లైన్ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత విప్లవోద్యమం అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నదన్నారు. మారిన పరిస్థితులను సరిగ్గా అంచనా వేసుకోలేకపోయిందన్నారు. కార్యక్రమంలో ప్రజా పంథా నాయకులు గంట రాజేందర్, మోహన్, రాందాస్, సాయిబాబా, సుమన్, గంగాధర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్‌పై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-కామారెడ్డి

ఫీల్డ్ అసిస్టెంట్ దురుసుగా ప్రవర్తిస్తూ పని డబ్బులు అడిగినందుకు తమను బూతులు తిట్టాడని నిజాంసాగర్ మండలం మల్లూరు గ్రామానికి చెందిన చాకలి లక్ష్మీ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. తమ కుటుంబం ఐదు వారాలు పని చేసిందని ఆ డబ్బులు రాకపోవడంతో మల్లూరు గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ వద్ద కాశీరామ్‌ను మా డబ్బులు రావడం లేదని ప్రశ్నించినందుకు నోటికి వచ్చిన బూతులు తిట్టాడని గతంలో ఇతనిపై చాల ఫిర్యాదులు ఉన్నాయని, చాలాసార్లు సస్పెండ్ అయ్యాడని ఆయన లోకల్ నాయకులతో కలిసి పనిలో కొనసాగుతూ తమలాంటి వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నాడని అతనిని వెంటనే సస్పెండ్ చేయాలని ఫిర్యాదులో కోరారు.

బీజేపీ వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం

- 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె, గ్రామీణబంద్‌ను జయప్రదం చేయండి
- పలు చోట్ల సమ్మె పోస్టర్ల ఆవిష్కరణ

నవతెలంగాణ-విలేకరుల బృందం

నందిపేట్ : బీడీ పరిశ్రమను ధ్వంసం చేసే కోప్టా చట్టం 2023 సవరణలు ఉపసంహరించుకోవాలని కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక విధానాలను ప్రతిఘటిద్దామని ఈ నెల 16న దేశవ్యాప్త కార్మిక సమ్మె గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ పిలుపునిచ్చారు. సోమవారం నందిపేట్ మండలంలో టెలిఫోన్, దేశాయి, శివాజీ బీడీ ప్యాకర్లు, చాటన్, బట్టి కార్మికులతో సిఐటియు ఆధ్వర్యంలో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడుతూ.. కేంద్రం బిజెపి ప్రభుత్వ ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ సామాన్య ప్రజల హక్కులపై దాడి చేస్తున్నదన్నారు. దేశానికి ఆర్థిక వనరులను సమకూర్చే ప్రభుత్వరంగ సంస్థలను పెట్టుబడిదారులకు కారుచౌకగా అమ్ముతున్నదని వివరించారు. కార్మికవర్గం అనేక పోరాటాలు, ప్రాణత్యాగాలు చేసి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్లుగా మార్చి కార్మికులకు కట్టుబానిసలుగా మార్చిందని తెలిపారు. బిజెపి మతతత్వ విధానాలను ధిక్కరిస్తూ ప్రతిఘటనకు పూనుకోవాలని 2024 ఫిబ్రవరి 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్ నిర్వహించాలని జాయింట్ ప్లాట్ఫాం ఆఫ్‌ట్రేడ్ యూనియన్స్, ఉద్యోగ సంఘాలు, అఖిల భారత ఫెడరేషన్లు, సంయుక్త కిసాన్ మోర్చా పిలుపునిచ్చాయని, అందులో భాగంగా బీడీ కార్మికులంతా పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ బీడీ, సిగార్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా కమిటీ విజ్ఞప్తి చేస్తున్నదని తెలిపారు. కార్యక్రమంలో బీడీ యూనియన్ జిల్లా నాయకులు జమీల్, హైమాద్, దేవిదాస్, ఎస్డీ పాషా, సాగర్, దత్తాద్రి, భూమయ్య, నరసయ్య, నవీన్, మహబూబ్ పాల్గొన్నారు.

ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో..

కంఠేశ్వర్ : 16న దేశవ్యాప్త కార్మిక సమ్మెలో తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రైవేట్ రోడ్డు ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భారతీయ న్యాయ సంహితలో ప్రమాదకరమైన 106(1), (2)లను రద్దు చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కటారి రాములు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కటారి రాములు యూనియన్ జిల్లా నాయకులు కృష్ణ షేక్ హుస్సేన్, కంజర్ షేర్ ఖాన్, అజయ్, రాజేందర్, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.



నందిపేట్ : పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నూర్జహాన్, తదితరులు



దేశవ్యాప్తంగా సమ్మెను జయప్రదం చేద్దాం..

నిజామాబాద్ సిటీ : 16న దేశవ్యాప్త సమ్మెను కార్మికులు జయప్రదం చేయాలని ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు పి.శివరాజ్ పిలుపునిచ్చారు. సమ్మెకు సంబంధించిన పోస్టర్లను సోమవారం నాగారంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ప్రతి కార్మికుడికి 26వేలు వేతనం ఇవ్వాలని, కోర్టు తీర్పు ఇచ్చినా గాని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడం లేదని, వెంటనే ప్రతీ కార్మికుడికి రూ.26,000 ఇవ్వాలని, కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ రద్దుచేసి అందరినీ పర్మిట్ చేయాలని ఆయన అన్నారు. అంగన్వాడీ టీచర్, ఆశావర్కర్లకు కనీస వేతనాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. లేకుంటే రాబోయే రోజుల్లో కేంద్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని ఆయన కార్మిక లోకానికి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పి.సంతోష్, శ్రీశైలం, నాగేష్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరిపై నిరసన..

కార్మికులు, కర్షకుల పట్ల కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరిని నిరసిస్తూ, దేశంలో ఉన్న అన్నీ కార్మిక సంఘాల అధ్వర్యంలో నిర్వహించే దేశవ్యాప్త సమ్మెకు ప్రతి ఒక్కరూ మద్దతు తెలపాలని టిఎన్‌టియుసి ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని టిఎన్టియుసి రాష్ట్ర కార్యదర్శి కోయేడి నర్సింలు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కోయేడి నర్సింలు మాట్లాడుతూ.. ఇటీవల ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్లను, ఎన్ఈపి చట్టం, విద్యుత్ సవరణ బిల్లులను వెంటనే రద్దు చేయాలని కోరారు. ప్రతి కార్మికుడికి కనీస వేతన చట్టం అమలు పరిచి రూ.26000 వేతనంతో కూడిన భరోసా ఇవ్వాలనే డిమాండ్లతో, ఫిబ్రవరి 16న దేశవ్యాప్త (భారత్ బంద్)లో కార్మికులు పెద్ద ఎత్తును పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో అంబిక సత్యనారాయణ, కల్లెడ గంగాధర్, బొబ్బ నరసింహ రావు, శంకర్ ముదిరాజ్, లవంగా రాజు, నవాతే నరసయ్య సర్వరాజ్, ఫిరోజ్, హరీష్, నాగేశ్వర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

భారత్ బంద్ పోస్టర్ ఆవిష్కరణ..

డిచ్‌పల్లి : తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ నిజామాబాద్ (ఐఎఫ్టియు) జిల్లా ప్రధాన కార్యదర్శి జే.పీ.గంగాధర్ ఆధ్వర్యంలో దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ పోస్టర్‌లను డిచ్‌పల్లి మండలంలోని మెంట్రాజ్ పల్లి గ్రామంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలుగా నిర్ణయించాలన్నారు. నాలుగు లేబర్ కోడ్లను, ఎన్ఐపి చట్టం, విద్యుత్ సవరణ బిల్లులను రద్దు చేయాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానం రద్దు చేసి ఉద్యోగ కార్మికుల్ని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సహాయ కార్యదర్శి సుప్రియ, కార్మికులు ప్రమీల, సావిత్రి, అరుణ, రాంబాయి, వీరలక్ష్మి, రమ్య తదితరులు పాల్గొన్నారు.

మోదీ ప్రభుత్వ వైఫల్యాలపై చార్జిషీట్ ప్రకటిద్దాం..

ఆర్మూర్ : కేంద్రంలోని బిజెపి, కార్పొరేట్, మతతత్వ విధానాలను వ్యతిరేకిద్దామని, మోదీ ప్రభుత్వ వైఫల్యాలపై చార్జిషీట్ ప్రకటిద్దామని నాయకులు పిలుపునిచ్చారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 16న బంద్ చేపట్టాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్టియు ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని దేశాయి బీడీ కంపెనీ సెంటర్‌లో దేశ వ్యాప్త కార్మిక సమ్మె వాల్‌పోస్టర్‌లను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ ఎం.ముత్తన్న మాట్లాడారు. కార్యక్రమంలో నజీర్, సి, గంగమని, లలిత, రాధ, పిట్ల శంకర్, బద్రన్న, మాచర్ల రవి, మందుల గంగాధర్, బీడీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో సమ్మె నోటీసు అందజేత..

వర్ని(రుద్రూర్) : 16న కార్మిక సంఘాలు తలపెట్టిన గ్రామీణ భారత్ బంద్ సమ్మెను విజయవంతం చేయాల ఆశా కార్యకర్తలు పిలుపునిచ్చారు. సీఐటీయూ ఆధ్వర్యంలో రుద్రూర్ పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆయేషా సిద్ధిఖీకు సమ్మె నోటీసు అందజేశారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ, జాయింట్ ప్లాట్ ఫాం ఆఫ్ ట్రేడ్ యూనియన్స్, సంయుక్త కిసాన్ మోర్చా పిలుపులో భాగంగా ఆశా కార్యకర్తలందరూ పాల్గొంటారని నోటీసులో పేర్కొన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకుడు నన్నేసాబ్, యూనియన్ అధ్యక్షురాలు వాణి, కార్యదర్శి భూలక్ష్మి, నాయకులు పుష్ప, నిర్మల, ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ బంద్ సమ్మెను విజయవంతం చేయండి..

నవీపేట్ : ఫిబ్రవరి 16వ తేదీన దేశవ్యాప్త గ్రామీణ సమ్మెను కార్మికులు రైతులు హాజరై విజయవంతం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దేవేందర్ సింగ్ తెలిపారు. మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాల వల్ల తీవ్రంగా నష్టపోతున్నారని, కేంద్రం శాస్త్రీయ నిర్ణయాల కారణంగా మద్దతు ధరలు లేక రైతులు 4 లక్షల కోట్ల రూపాయలు నష్టపోతున్నారని అన్నారు. స్వామినాథన్ సిఫార్సుల ఆధారంగా మద్దతు ధరను నిర్ణయించడం లేదని అన్నారు. రైతాంగ పోరాటంలో 750 మంది చనిపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని, ఉపాధిహామీకి అధిక బడ్జెట్ కేటాయించి 200 రోజుల పనిదినాలు కల్పించాలని, పేద, మధ్యతరగతి రైతులకు భూమిని పంచాలని, 60 సంవత్సరాలు దాటిన రైతులకు 5 వేల పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.



నిజామాబాద్‌సిటీ : పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు



నవీపేట్ : మాట్లాడుతున్న దేవేందర్‌సింగ్

ప్రజల ముంగిట్లోకి కేంద్ర పథకాలు

- వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో ఎం.పీ ధర్మపురి అరవింద్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

వివిధ వర్గాల అభ్యున్నతి కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల ముంగిట్లోకి తెచ్చామని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ అన్నారు. నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గాయత్రినగర్‌లో నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర 2 కార్యక్రమానికి నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరూ కేంద్ర పథకాల గురించి అవగాహన పెంపొందించుకుని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్న లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహిస్తోందని స్పష్టం చేశారు. అన్ని వర్గాల వారు అభివృద్ధి చెందాలనే అకుంఠిత దీక్షతో ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం పెద్దఎత్తున సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. ఇప్పటికే వీటిని చాలామంది వినియోగించుకుని లబ్దిపొందుతున్నారని గుర్తు చేశారు. ఆయా పథకాల ద్వారా ప్రయోజనం పొందిన వారిచే సభలో వారి అనుభవాలను, అనుభూతులను స్వయంగా వివరింపజేశారు. అర్హులైన లబ్దిదారులు అందరికీ పథకాల ప్రయోజనాలు అందుతాయని, అందుకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు. ప్రస్తుతం సంకల్ప యాత్ర ద్వారా మీ ముంగిటకు వచ్చిన అధికారులకు నేరుగా దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయుష్మాన్ భారత్- పి ఎంజెఏవై, పీఎం ఉజ్వల యోజన, పీఎం పోషణ అభియాన్, జన్ దన్ యోజన, జీవన్ జ్యోతి బీమా యోజన, సురక్ష బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, ముద్ర యోజన తదితర పథకాల గురించి సంబంధిత శాఖల అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు. వివిధ పథకాల కింద దరఖాస్తులు సైతం స్వీకరించారు. సంక్షేమ పథకాలకు సంబంధించిన వివరాలతో కూడిన కరపత్రాలు, గోడప్రతులు, క్యాలెండర్లను ఆవిష్కరించి, ప్రజలకు పంపిణీ చేశారు. స్థానికులతో సంకల్ప ప్రతిజ్ఞ చేయించారు. ఉచిత ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య సేవలు అందించారు. అంతకుముందు పీఎం ఉజ్వల స్కీం కింద దరఖాస్తు చేసుకున్న వారికి అక్కడికక్కడే గ్యాస్ కనెక్షన్ తో పాటు శాంక్షన్ లెటర్లు, గ్యాస్ సిలిండర్లును లబ్దిదారులకు ఎంపీ అందజేశారు. ఈ కార్యక్రమంలో సిబిసి ఎఫ్ పిఓ ధర్మ నాయక్, లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్ రావు, కార్పొరేటర్లు సుమిత్ర కిషోర్, మల్లేష్ యాదవ్, నారాయణ, ద న్యూ ఇండియా ఇన్సూరెన్స్ సీనియర్ డివిజనల్ మేనేజర్ శ్యామసుందరి, మున్సిపాలిటీ మేనేజర్ రమేష్, కెనరా బ్యాంక్ మేనేజర్ శివచరణ్, ఆఫీసర్ వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.



గ్యాస్ సిలిండర్లను అందజేస్తున్న ఎంపీ అరవింద్

34 గ్రామాలకు 12 మంది ప్రత్యేకాధికారులు

నవతెలంగాణ-మద్నూర్

మద్నూర్ ఉమ్మడి మండలంలోని మద్నూర్, డోంగ్లి మండలాల్లోని మొత్తం 34 గ్రామ పంచాయితీలకు ప్రత్యేక అధికారులను నియమించిన విషయం విధితమే. వారి వివరాలు.. వారికి కేటాయించిన గ్రామాలు వరుసగా..

క్ర.సం పేరు	గ్రామాలు
1. డాక్టర్ విజయ్‌కుమార్(వెటర్నరీ)	మద్నూర్, అంతాపూర్
2. పి వెంకట్ నర్సయ్య (ఎంపీఓ)	ఆవలగావ్, చిన్నతడగూర్, పెద్ద టాక్లి,
3. కె రవీశ్వర్‌గౌడ్ (ఎంపీడీవో)	చిన్న ఎక్లార, డోంగ్లి, మేనూర్, కొడిచరా
4.ఎండి ముజీబ్ తహసీల్దార్	ధన్నూర్, పెద్ద ఎక్లారా, సోమూరు
5. వినీత్ వెటర్నరీ డాక్టర్,	దోతి, కుర్ల
6. డిప్యూటీ తాసిల్దార్ రాచప్ప.	ఇలేగావ్, మాదన్ ఇప్పర్గా, ఎనబోరా,
7. పి మనోహర్ సూపరిటెండెంట్	గోజేగావ్, లింబూర్
8. డిప్యూటీ తహసీల్దార్ భారత్	హెచ్‌కెలూరు, చిన్నషక్కర్గా, పెద్దషక్కర్గ,
9. ఎంఈఓ రాములు	లచ్చన్, రూశేగావ్, సుల్తాన్ పేట్
10. ఏవో రాజు,	మల్లాపూర్, మారేపల్లి, మోగా
11. ఆర్డబ్ల్యూఎస్ ఏఈ గణేష్	తడిఇప్పర్గా, పెద్ద తడగూర్, సిర్పూర్,
12. పీఆర్ రవీంద్రబాబు	షేకాపూర్, రాచూర్

నాగమడుగు ఎత్తిపోతల పథకాన్ని పరిశీలించిన ఆర్డీవో

నవతెలంగాణ-నిజాంసాగర్

మండల కేంద్రంలోని మల్లూరు గ్రామ శివారులో నిర్మిస్తు న్నటువంటి నాగమడుగు ఎత్తిపోతల పథకాన్ని సోమవారం బాన్సువాడ డివిజన్ ఆర్డీవో భుజంగ రావ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాజెక్టు ఫ్లోర్ నిర్మాణానికి రాయి ఉండడం వలన దానికి సంబంధించి ప్రాజెక్ట్ నిర్వాహకులు బ్లాస్టింగ్ కోసం దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. దానికి సంబంధించి తనిఖీ చేయడానికి రెవెన్యూ బృందంతో వచ్చి పరిశీలించినట్లు తెలిపారు. మైనింగ్ సంబంధించి అన్ని వివరాలు సేకరించి అప్రూవల్ ఇస్తామని తెలిపారు. ఆర్డీవో వెంట నిజాంసాగర్ తహసీల్దార్ బిక్షపతి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ అంజయ్య, సర్వేయర్ శ్రీకాంత్, ప్రాజెక్టు నిర్వాహకులు తదితరులు ఉన్నారు.

గురుకులంలో రక్తదాన శిబిరం

నవతెలంగాణ-సదాశివనగర్

సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాల మర్కల్‌లో జాతీయ సేవ పథకం శీతకాల శిబిరం (ఫిబ్రవరి 9-16)లో భాగంగా సోమవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. రెడ్‌క్రాస్ సొసైటీ, కామారెడ్డి బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో నిర్వహించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ మాట్లా డుతూ రక్తం లేనివారికి రక్తదానం చేసి వారి జీవితాలను కాపాడుటకు ముందుకు వచ్చిన దాతలందరిని ప్రశంసించారు. మొత్తం 36 యూనిట్‌లు సేకరించినట్టు బ్లడ్ బ్యాంక్ మెంబెర్ జీవన్ చెప్పారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వి. రేణుక, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ అధికారి సి. అనిత, ఎన్ ఎస్ ఎస్ కమిటీ సభ్యులు, నేహా, ఆఫ్సా మర్కల్ మాజీ సర్పంచ్ సంగారెడ్డి ,రెడ్ క్రాస్ సొసైటీ మెంబెర్ బాలు, కళాశాల అధ్యాపకులు ఎన్ ఎస్ ఎస్ వాలం టీర్స్ తదితరులు పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న పలువురు

విద్యార్థులకు అల్పాహారం అందజేత

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని జంగంపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షలు ఉన్న కారణంగా సాయంత్రం సమయంలో అల్పాహారం అందించడానికి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ బాల్ నర్సవ్వ రామస్వామి ముందుకు వచ్చారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేంద్రప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్ఐకి సన్మానం

నవతెలంగాణ-రామారెడ్డి

పిట్లం నుంచి బదిలీపై రామారెడ్డిలో బాధ్యతలు స్వీకరించిన కొండ విజయ్‌ను సోమవారం గోకుల్ తాండ వాసులు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై విజయ్ మాట్లాడుతూ... మండలంలో శాంతిభద్రతలను కాపాడేందుకు ప్రతి ఒక్కరు పోలీసులకు సహకారాలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో తాండవాసులు కె మోహన్, బి వసంత నాయక్, బి రమేష్, పి గోపి, బి శ్రీరామ్, ఎల్. పీర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



ఎస్సైని సన్మానిస్తున్న తాండ వాసులు

పోగొట్టుకున్న వారికి సెల్‌ఫోన్లు అందజేత

నవతెలంగాణ-నాగిరెడ్డిపెట్

నాగిరెడ్డిపేట్, ఎల్లారెడ్డి, లింగంపేట్ మండలాల్లో పోగొట్టుకున్న 13 మంది బాధితులకు సోమవారం రోజు సెల్ ఫోన్లు రికవరీ చేసి ఎవరివి వారికి అందజేసినట్లు ఎల్లారెడ్డి సిఐ రవీందర్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెల్ఫోన్ పోగొట్టుకున్న బాధితులు వెంటనే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే సిఐఈ ఆర్ పోర్టల్ ద్వారా సెల్ ఫోన్ రికవరీ చేసి ఎవరిది వారికి అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాగిరెడ్డిపేట ఎస్ఐ రాజుతోపాటు లింగంపేట్. ఎల్లారెడ్డి ఎస్ఐలు పాల్గొన్నారు.


సెల్‌ఫోన్లు అందజేస్తున్న పోలీసులు

ప్రత్యేకాధికారుల పాలనలో మద్నూర్ సంతలో మార్పులొచ్చేనా?

● ప్రజల ఇబ్బందులు దూరమయ్యేనా

నవతెలంగాణ-మద్నూర్

మద్నూర్ మండల కేంద్ర మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో ప్రతి సోమవారం కొనసాగే సొంత ప్రత్యేక అధికారి పాలనలో మార్పు వచ్చేనా ప్రజల ఇబ్బందులు మారేనా అని స్థానికులు చర్చించుకుంటున్నారు. గతంలో గాంధీ చౌరస్తాలో నలుమూలల్లో కొనసాగే సంత ప్రస్తుతం ఒకే రూటు గాంధీ చౌక్ నుండి పాత బస్టాండు దాటి రోడ్లపైన సంత కొనసాగడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. పాత బస్టాండ్‌లో ఆటోలు బస్సులు ఇతర వాహనాలు అధికంగా నడుస్తాయి. అలాంటి వాహనాలు రహదారి గుండా వెళ్లడానికి వారం వారం కొనసాగే సోమవారం సంత రోడ్డుపైన కొనసాగడం వాహనదారులకు ఇబ్బందిగా మారింది. ఇలాంటి ఇబ్బందులు పంచాయతీ పాలకవర్గాలు పట్టించుకోకపోయినా ప్రస్తుతం ప్రత్యేక అధికారుల పాలనలోనైనా మద్నూర్ సంత మార్పు తీసుకువచ్చేనా అంటూ గ్రామ ప్రజలు ప్రశ్నించుకుంటున్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మండల కేంద్రంలోని వ్యాపారాలు సక్రమంగా జరిగే విధంగా వారం సంతలో పూర్తిస్థాయి మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు చర్చించుకుంటున్నారు. మద్నూర్ ప్రత్యేక అధికారి డాక్టర్ విజయ్ ప్రతి వారం కొనసాగే సోమవారం సంతపట్ల ఆలోచన జరిపి ప్రజల ఇబ్బందులు గాని గాంధీ చౌక్ ఆవరణంలో గల అన్ని రకాల వ్యాపారాలు సజావుగా కొనసాగడానికి సంతను మార్పు తీసుకురావాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.


సంత నిర్వహిస్తున్న దృశ్యం

మాజీ ప్రధాని పీవీకి భారతరత్న హర్షణీయం

నవతెలంగాణ-దోమకొండ

తెలంగాణ ముద్దుబిడ్డ మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు భారతరత్న ప్రకటించడం హర్షణీయమని రైతుబంధు సమితి మాజీ మండల అధ్యక్షులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. పీవీ నరసింహారావు రాజనీతిజ్ఞుడు, ఉన్నత రాజకీయ, నైతిక విలువలు కలిగిన పండితుడని ఆయనకు అత్యున్నత పౌర పురస్కారాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రకటించటం తెలంగాణ ప్రజలందరికీ గౌరవమని పేర్కొన్నారు. అయన భారత దేశ ఆర్థిక సంస్కరణలకు ఆద్యుడయ్యాయడని, ఆర్థిక సంక్షోభం నుంచి దేశాన్ని గట్టెక్కించడంలో ఆయన చేసిన సేవలు అద్భుతం అని విప్లవాత్మకంగా ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టడం ద్వారా దేశస్థితిగతులను మార్చిన ఘనత పీవీ నరసింహారావుకే దక్కిందని ఆర్థిక సంస్కరణల్లో ఆయన కీలక పాత్ర పోషించారని బహు భాషా కోవిదుడిగానూ మంచి గుర్తింపు ఉందని పేర్కొన్నారు.

ఆలయం అభివృద్ధి కోసం విరాళం అందజేత


విరాళం అందజేస్తున్న రవి దంపతులు

నవతెలంగాణ-దోమకొండ

దోమకొండ మండల కేంద్రం లోని చాముండేశ్వరి దేవి దేవాలయంలో రాజగోపార నిర్మాణానికి దోమకొండ గ్రామనికి చెందిన అల్లే గీత రవి దంపతులు 23,011/-రూపాయలు ఆలయం కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయం కమిటీ చైర్మన్ శేఖర్ మాట్లాడుతూ ఆలయం అభివృద్ధి కోసం తన వంతు ఆర్థిక సహాయం అందజేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ,ధర్మకర్తలు ఆలయ పూజారి తదితరులు పాల్గొన్నారు.

16న దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయాలి


కారపత్రాలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

నవతెలంగాణ-మద్నూర్

ఈనెల 16న దేశవ్యాప్త సమ్మె, గ్రామీణ భారత్ బంద్‌లో కార్మికులు, రైతులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో సమ్మె వాల్‌పోస్టర్‌లను ఆవిష్కరించారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వ రద్దు చేసి వాటి స్థానంలో పెట్టుబడిదారులకు ఉపయోగకరంగా ఉండే విధంగా నాలుగు లేబర్ కోడ్‌లు తీసుకొచ్చిందని తెలిపారు. దీంతో పాటు కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలు అవలంభిస్తుందని దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న వ్యతిరేక విధానానికి కార్మిక వ్యతిరేక సంఘాలు జేఏసీ ఇచ్చిన దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయడానికి కార్మిక సంఘాలైన ఏఐటీయూసీ, బీఎల్‌టీయూ, టిఎఫ్‌టి యు, బిఎఫ్‌టియు, టిబిసిటియుసి తదితర జేఏసీ సంఘాల పిలుపును ప్రతీ కార్మిక సంఘం పాల్గొని విజయవంతం చేయాలని కార్మిక సంఘం నాయకులు క్రీవార్ నాగేష్ సమ్మె పోస్టర్లను విడుదల చేశారు.

మండలానికి రూ.1.05 కోట్ల నిధులు మంజూరు

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని వివిధ గ్రామాలకు ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధుల కింద రూ. కోటి ఐదు లక్షల నిధులు మంజూరైనట్లు సోమవారం జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్, నా రెడ్డి మోహన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని కామారెడ్డి నియోజకవర్గ గ్రామాలైన అన్నారం రూ 20 లక్షలు, గొడుగు మర్రి తాండ పరిధిలోని సున్నపు రాళ్ళ తండాకు రూ, 10 లక్షలు, స్కూల్ తాండ రూ 10 లక్షలు, బట్టు తాండ రూ 10 లక్షలు, జగదాంబ తాండ రూ 10 లక్షలు, ఎల్లారెడ్డి నియోజకవర్గ గ్రామాలైన రామారెడ్డి రూ, 10 లక్షలు, గొల్లపల్లి రూ 5 లక్షలు, ఇస్సన్న పల్లి రూ 5లక్షలు, ఉప్పల్వాయి రూ 10 లక్షలు, గిద్దరూ 10 లక్షలు, మోషన్ పూర్ రూ, 5 లక్షలు మంజూరు అయినట్లు తెలిపారు.

రేపు బీసీ ముఖ్య నాయకుల సమావేశం

నవతెలంగాణ-కామారెడ్డి

ఈనెల14న కామారెడ్డి జిల్లా బీసీ ముఖ్య నాయకుల సమావేశం ఉదయం 11.గంటలకు బాన్సువాడ డివిజన్ కేంద్రంలో నిర్వహించనున్నామని, ఈ కార్యక్రమానికి జిల్లాలోని బీసీ సంఘాల నాయకులు హాజరుకావాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు శంకర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅ తిథిగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాముని సుదర్శన్ నేత హాజరవుతారని, జాతీయ బీసీ సంక్షేమ సంఘం, బీసీ మహిళా విభాగం, విద్యార్థి విభాగం , యువజన విభాగాల. రాష్ట్ర, జిల్లా, డివిజన్, మండలాల నాయకులు హాజరుకావాలని సూచించారు.

బీరువా మొత్తం పోస్టర్‌లే

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఏ బీరువాను చూసిన పలు ఉపాధ్యాయ సంఘాల క్యాలెండర్ పోస్టర్‌లే దర్శనమిస్తున్నాయి. బీరువా పై ఖాళీజాగా లేకుండా పూర్తిగా స్టిక్కర్‌లతో నిండిపోయింది. ఆఫీస్‌కు కొత్తగా వచ్చిన వారు.. వాటిని చూసి ఒక్కసారిగా అవాక్కు అవుతున్నారు.



సైన్స్ వారోత్సవాల్లో గాంధారి విద్యార్థి ప్రతిభ

నవతెలంగాణ-గాంధారి

జాతీయ సైన్సు వారోత్సవాల సందర్భంగా జిల్లా స్థాయిలో నిర్వహించిన వక్తృత్వంలో గాంధారి విద్యార్థులు ప్రతిభ చాటారు. కస్తూరి సాత్విక్ ద్వితీయ బహుమతి, పాటల పోటీలో మేఘన ద్వితీయ బహుమతి పొంది గాంధారి ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎన్నికైయ్యారు. ఎన్‌జీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఒక్కసారి వాడి పడేసే ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయం' నాటకంలో వైష్ణవి, సంజన, శ్రీజ, రశిక, నిస్సి విద్యార్థులు ప్రథమ బహుమతి రూ.3000, ఏకపాత్రాభినయంలో అరవింద్, ద్వితీయ బహుమతి రూ.2000 గెలుచుకున్నట్టు తెలిపారు. వీరిని డీఈవో రాజు, జిల్లా సైన్స్ అధికారి సిద్ధిరాంరెడ్డి, ఎన్‌జీసీ రీజనల్ కోఆర్డినేటర్ విద్యాసాగర్ అభినందించి ప్రశంసాపత్రాలు అందజేశారు. వీరికి గైడ్ టీచరుగా వ్యవహరించిన జీవశాస్త్ర ఉపాధ్యాయులు జవ్వాజి శంకర్ గౌడ్ , విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగా వెంకటేశ్వర్ గౌడ్ అభినందించారు.


విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేత

దళిత మహిళపై దాడి చేసిన నిందితులందరినీ కఠినంగా శిక్షించాలి

● కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మద్దెల బాగయ్య

నవతెలంగాణ-కామారెడ్డి

దళిత మహిళపై దాడి చేసిన నిందితులందరినీ కఠినంగా శిక్షించాలని కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మద్దెల బాగయ్య డిమాండ్ చేశారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులతో కలిసి సోమవారం జిల్లా ఎస్పీ సింధు శర్మను కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మద్దెల బాగయ్య మాట్లాడుతూ దళిత మహిళను వివస్త్రను చేసి ఇష్టానుసారంగా కారంపొడి చల్లి దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇట్టి విషయంలో ఇప్పటివరకు 9 మందిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్పీ తెలిపారని ఈ కేసులో ఇంకా ఎంతమంది ప్రమేయం ఉన్న ఆట్టి వ్యక్తులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని కాంగ్రెస్ పార్టీ నుంచి డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో రామారెడ్డి మండల అధ్యక్షులు గజ్జల చిన్న రాజు, లింగంపేట మండల అధ్యక్షులు మన్నె నరేష్, సదాశివనగర్ మండల అధ్యక్షులు భూపల్లి కవిన్, మండల కన్వీనర్ జగ్గ బాలరాజు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు చిన్నం రాజయ్య, సోషల్ మీడియా కోఆర్డినేటర్ మద్దెల సత్యం, సీనియర్ నాయకులు భూపల్లి గణేష్ తదితరులు పాల్గొన్నారు.


వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

వర్తకుల సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలి

● షబ్బీర్ అలీని కలిసిన కామారెడ్డి ఛాంబర్ ఆఫ్ కామర్స్


షబ్బీర్ అలీని కలిసిన ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి పట్టణంలో వర్తకుల సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారాన్ని అందించాలని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీని చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు కోరారు. కామారెడ్డి ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యవర్గం ఎన్నికవగా.. అధ్యక్షులు కార్యవర్గసభ్యులు సోమవారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను సన్మానించారు. అనంతరం లు సమస్యలను షబ్బీర్‌అలీ దృష్టికి తీసుకెళ్లారు. సన్మానించిన వారిలో కామారెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాసరావు, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కంచర్ల లింగం, గౌరీ శంకర్, హరిధర్, రమేష్, సందీప్, సంతోష్ కుమార్ తదితరులు ఉన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను వెన్వెంటనే పరిష్కరించాలి

● డిఆర్డిఓ సాయన్న

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 72 ఫిర్యాదులు వచ్చాయని ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని డిఆర్డిఓ సాయన్న అధికారులకు సూచించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను డిఆర్డి ఓ తో పాటు కలెక్టరేట్ ఏవో మసూర్ అహ్మద్‌కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని డి ఆర్డిఓ అధికారులను ఆదేశించారు. ఈ ప్రజావాణిలో రెవెన్యూ శాఖకు 27, జిల్లా కలెక్టరేట కు మూడు, సివిల్ సప్లై శాఖకు ఒకటి, జిల్లా ఉపాధి కల్పనాధికారి కార్యాలయానికి 10, జిల్లా మెడికల్ అండ్ హెల్త్ కార్యాలయానికి రెండు, జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయానికి ఐదు, డబల్ బెడ్ రూమ్ ల కోసం పదిహేను, మున్సిపల్ కార్యాలయానికి రెండు, డిఆర్‌డిఓకు 1, ఎస్సీ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఒకటి, జిల్లా పోలీసు అధికారి కార్యాలయానికి 1, జిల్లా భూమి కొలతల అధికారి కార్యాలయానికి మూడు చొప్పున ఫిర్యాదులు అందాయి.


ఫిర్యాదులు స్వీకరిస్తున్న డిఆర్డీవో సాయన్న

ఎంపీ బీబీపాటిల్‌కు సన్మానం


సన్మానిస్తున్న పలువురు

నవతెలంగాణ-జుక్కల్

ఎంపీ బీబీ పాటిల్‌ను జుక్కల్ మండలంలోని వివిధ గ్రామాల బీఆర్‌ఎస్ నాయకులు సోమవారం హైదరాబాద్‌లోని ఎంపి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సంధర్భంగా నాగల్ గావ్ , లొంగన్ గ్రామాస్తులు బాలాజీ పటేల్, లొంగన్ సదుపటేల్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా సన్మానించి పుష్పగుచ్చం అందించారు. అదేవిధంగా పార్టీ బలోపేతానికి తనవంతుగా కృషి చేస్తామని, పార్లమెంట్ ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా తమ వెంట ఉండి పని చేస్తామని ఎంపీతో మాట్లాడినట్టు కార్యకర్తలు , నాయకులు తెలిపారు.

భక్త మార్కండేయ జయంతి వేడుకలు

నవతెలంగాణ-విలేకరులబృందం

జిల్లా వ్యాప్తంగా పలు చోట్ల మార్కెండేయ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు.

సదాశివనగర్ : మండల కేంద్రంలో నంది విగ్రహం నుంచి శివాలయం వరకు కలశలతో ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు బిట్ల శంకర్, గ్రామ అధ్యక్షులు నాగరాజు, మామిడాలా శ్రీనివాస్, కావేరి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

గాంధారి : గాంధారి మండల కేంద్రంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పద్మశాల కులదైవమైన మార్కండేయని జయంతిని ఘనంగా నిర్వహించారు. సంఘం భవనం నుండి మార్కండేయ దేవస్థానం ఏడుకొండల వరకు కాలినడకన భక్తి పాటలతో డీజే పాటలతో ర్యాలీగా వెళ్లారు. ఈ జయంతి ఉత్సవ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

నాగిరెడ్డిపేట్ : మండలంలోని తాండూర్ గ్రామం లో మార్కండేయ స్వామి జయంతి వేడుకలు గ్రా మస్తులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తాడ్వాయి : మండలంలోని కృష్ణాజివాడిలో మార్కండేయ చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేశారు. మార్కండేయ సమాజాన్ని సన్మార్గంలో నడపడానికి విశేష కృషి చేశారని కొనియాడారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మ శాలి సంఘం ప్రతినిధులు ఆలయ కమిటీ అధ్యక్షులు జగదీశ్వర్, తాడ్వాయి మండల పద్మశాలి అధ్యక్షులు గుజరాజు, పాగల సాయిబాబా, గద్దె రాజు బండమీది అరవింద్ ,కృష్ణమూర్తి, సిరిసిల్ల రాజు గుజ్జ జగన్, మెరుగు స్వామి సాయిలు పాల్గొన్నారు.

మద్నూర్: మద్నూర్ మండల కేంద్రంలోని పద్మశాలి గల్లీ లో గల మార్కండేయ ఆలయంలో అలాగే మండల ంలోని మేనూరు గ్రామంలో గల మార్కండేయ ఆలయంలో సోమవారం శ్రీ భక్త మార్కండేయ జయంతి ఉత్సవాలు ఆయా గ్రామాల పద్మశాలి సం ఘం ఆధ్వర్యంలో ఘనంగా ఉత్సవంగా నిర్వహిం చారు. మద్నూర్ మండల కేంద్రంలో నిర్వహించిన భక్త మార్కండేయ జయంత్ ఉత్సవాల్లో మద్నూర్ గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి డాక్టర్ బండి వార్ విజయ్ ప్రత్యేకంగా పాల్గొన్నందుకు మద్నూర్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక అధికారికి ఘ నంగా శాలువతో సత్కరించారు. కార్యక్రమాల్లో ఆ యా గ్రామాల పద్మశాలి సంఘం ముఖ్య నాయకులు సంఘం సభ్యులు, మహిళలు పాల్గొన్నారు


మద్నూర్: పూజలు చేస్తున్న మహిళలు


తాడ్వాయిలో...

కురుమ భవన ప్రారంభోత్సవానికి తరలిరావాలి

నవతెలంగాణ-జుక్కల్

ఈనెల 18న హైదరాబాద్‌లోని కోకాపేటలో ప్రారంభించనున్న రాష్ట్ర కురుమ సంఘం భవనం ప్రారంభోత్సవానికి నియోజకవర్గ నలుమూలల నుంచి కురుమలు భారీ సంఖ్యలో తరలి రావాలని కురుమ సంఘం మండల అధ్యక్షుడు ఖండుగొండ పిలుపునిచ్చారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కర్ణాటక రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధిరామయ్య, బండారు దత్తాత్రేయ రానున్నట్లు ఆయన తెలిపారు. కపరుమ సంఘం బలోపేతానికి కరుమలను గుర్తించి రాష్ట్రముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆయన వెంట నాయకులు మారుతిగొండ, పండరి, తదితరులు ఉన్నారు.

కైలాస కోటేశ్వర స్వామి ఆలయంలో లక్ష పువ్వుల అర్చన

నవతెలంగాణ-రాజంపేట్

మండలంలోని ఆరేపల్లి గ్రామంలోని శ్రీ కైలాస కోటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం లక్ష పువ్వుల అర్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. శ్రీ కైలాస కోటేశ్వర స్వామి ఆలయంలో నెల లోని అమావాస్య తర్వాత వచ్చే మొదటి సోమవారం పురస్కరించుకొని ఆల యంలో లక్ష పువ్వుల అర్చనతో పాటు అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహి స్తామని వారు తెలిపారు. ఇందులో భాగంగా శివునికి రుద్రాభిషేకం నిర్వహి స్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బల్ల గణపతి, పేర్కా చిన్న సిద్దయ్య, దొడ్లే బాలయ్య, అంకం సిద్దయ్య తో పాటు భక్తులు అంకం సుధాకర్, దొడ్ల రాజు, గడ్డమీది రాజు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్
మంగళవారం | ఫిబ్రవరి 13, 2024 | www.navatelangana.com

అంగన్‌వాడీ చిన్నారులకు ఐరన్ మాత్రలు వితరణ



చిన్నారులకు ఐరన్ మాత్రలు వేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని నీలా జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో గల అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు ఐరన్ మాత్రలను పంపిణీ చేశారు. చిన్నారులు ఆరోగ్యంగా ఉండాలన్న తలంపుతో ఈ ఐరన్ మాత్రమే వేస్తున్నట్టు ఆశా కార్యకర్త భాగ్య పేర్కొన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు రాజ్యశ్రీ, పరువవ్వ, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రంలో పుట్టినరోజు వేడుకలు



అంగన్‌వాడీ కేంద్రంలో పుట్టినరోజు వేడుకలు

నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని మంథని గ్రామ అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు సోమవారం సామూహిక పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. దీంతో పాటు విటమిన్ ఏ ద్రావ ణాన్ని అందజేశారు. కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ వెంకట రమణమ్మ, టీచర్లు చంద్రకళ, గంగామణి, రాజు, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

నవతెలంగాణ-ముప్కాల్

ముప్కాల్ మండల కేంద్రంలో సోమవారం ఉదయం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గ్రామస్తులకు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. డాక్టర్ భుజంగరెడ్డి 60 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి 10 మందికి మోతిబిందు ఉందని గుర్తించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు ముస్కు రాజేశ్వర్ మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి శిబిరాలు ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. మోతిబిందు ఉన్నవారిని గుర్తించి వారికి ఉచితంగా వైద్య సేవలు అందించి కండ్ల అద్దాలను, మందులను అందిస్తామన్నారు. మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు ముస్కు రాజేశ్వర్, డాక్టర్ భుజంగరెడ్డి, క్లబ్ సభ్యులు సిద్ధ రమేష్, జక్కుల రాము, శంకర్, కట్ట మహేష్, డాక్టర్ సుభాష్, శ్రీనివాస్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

16న బంద్‌కు విద్యార్థి సంఘాల మద్దతు



మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఫిబ్రవరి 16న జరిగే గ్రామీణ బంద్‌కు ఎస్ఎఫ్ఐ, పిడిఎస్యు, ఏఐఎస్ఎఫ్, ఏఐఎస్బి, ఏఐఎఫ్డి వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్టు ఆ సంఘం నాయ కులు తెలిపారు. సోమవారం సిపిఐ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు రఘురాం మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం పది సంవత్సరాల కాలంలో రైతులకు, విద్యార్థులకు, ప్రజలకు చేసిందేమీ లేదని వారన్నారు. ఉన్న ప్రభుత్వ ఆస్తులన్నింటినీ ధ్వంసం చేస్తూ కార్పొరేట్ పెట్టుబడిదారులకు దారాదత్తం చేస్తున్నారని వారు అన్నారు. మరోవైపు విద్యావ్యవస్థను పూర్తిస్థాయిలో ప్రయివేటీకరణ చేస్తూ మతాన్ని విద్యాసంస్థల్లో జొప్పించేందుకు నూతన విద్యావిధానం 2020ను తీసుకొచ్చి కేవలం కార్పొరేట్ యూనివర్సిటీలకు వత్తాసు పలుకుతున్నారని వారు అన్నారు. కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు ఎం.నరేందర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షురాలు అంజలి, ఏఐపీఎస్బీ జాతీయ నాయకులు కిరణ్, జిల్లా కార్యదర్శి జ్వాల, ఏఐఎస్బి నాగరాజు, పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి గణేష్, ఏఐఎస్ఎఫ్ నాయకుడు నవీన్, కృష్ణ నాయకులు సృజన్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఇన్చార్జ్ ఎంపీడీవోగా హెచ్.శ్రీనివాస్ బాధ్యతల స్వీకరణ



నవతెలంగాణ-రెంజల్

మండల ఇన్చార్జి ఎంపీడీవోగా శ్రీనివాస్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. గత కొన్నినెలలుగా ఎంపీడీవోగా పనిచేసిన బి.శంకర్ సంగారెడ్డికి బదిలీ కాగా, ఇన్చార్జ్ ఎంపీడీవోగా శ్రీనివాస్ బాధ్యతలను స్వీకరించారు. వారి వెంట ఎంపీఓ గౌస్ మొయినుద్దీన్ తదితరులున్నారు.

తడపాకల్ సరస్వతి మందిరంలో అక్షరాభ్యాసం

నవతెలంగాణ-ఏర్గట్ల

ఫిబ్రవరి 14 రోజున వసంత పంచమిని పురస్కరించుకుని, తడపాకల్ గోదావరి నది వద్ద గల పుష్కర్‌ఘాట్ సమీపంలోని శారదామఠంలో సరస్వతీ మందిరంలో అక్షరాభ్యాసం, అభిషేకములు, యజ్ఞము ఉంటుందని పీఠాధి సచ్చిదానంద స్వామి తెలిపారు. కార్యక్రమంలో భక్తులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

అప్పుల బాధ తీర్చలేక వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-రెంజల్

బోధన్ పట్టణంలోని రాకాసిపేట్‌కు చెందిన సయ్యద్ కరీముల్లా (33) అనే వ్యక్తి అప్పుల బాధ భరించలేక జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నట్టు రెంజల్ ఎస్ఐ ఉదయ్ కుమార్ తెలిపారు. బాధితుని కుటుంబీకుల కథనం ప్రకారం.. రాకాసిపేట్‌లోని (అలం మజీద్)లో పస్మమ్మ్‌గా కొనసాగుతూ, రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయకపోవడంతో విపరీతమైన అప్పులు పెరిగాయి. కాగా అప్పులు తీర్చలేక జీవితంపై విరక్తిచెంది కందకుర్తి గోదావరి బ్రిడ్జి పైనుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. భార్య సమ్రీన్ సుల్తానా ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

మోకన్‌పల్లిలో అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి



నవతెలంగాణ-నవీపేట్

పోలీస్‌స్టేషన్ పరిధిలోని మోకన్‌పల్లి గ్రామంలో అనుమానాస్పద స్థితిలో యువకుడు సోమవారం మృతి చెందాడు. ఎస్సై యాదగిరి గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని మోకన్‌పల్లి గ్రామానికి చెందిన రొడ్డ అనిల్(27) ఇంట్లో నుంచి రెండు రోజుల క్రితం వెళ్లిపోగా కుటుంబ సభ్యులు ఆచూకీ కోసం వెతకగా గ్రామ గొల్రెకుంట చెరువులో మృతదేహం కనిపించగా.. ఆత్మహత్య చేసుకుని ఉంటాడని పోలీసులకు సమాచారం ఇచ్చారు. కాగా ఎస్సై యాదగిరి గౌడ్ ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించగా మృతుడి కాళ్లు, చేతులు తాడుతో కట్టి ఉండడంతో నిజామాబాద్ ఏసిపి కిరణ్ కుమార్, సౌత్ రూరల్ సీఐ నరేష్ ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతుడి తల్లి అబ్బవ్వ ఫిర్యాదు మేరకు అనుమానదాస్పద కేసు నమోదు చేసుకుని విచారణ చేపడుతున్నారు. కాగా మృతుడికి భార్య దివ్య, ఇద్దరు కుమారులున్నారు.

సర్పంచ్ అధికారాలు ఎంపీటీసీలకు ఇవ్వాలి

- సర్వసభ్య సమావేశంలో తీర్మానం
- ఆర్అండ్‌బీ, ట్రాన్స్‌కో అధికారులపై గరం గరం
- బదిలీపై వెళ్తున్న ఎంపీడీవోకు సత్కారం

నవతెలంగాణ-నవీపేట్

గ్రామాలలో సర్పంచ్‌ల పదవీకాలం పూర్తికావడంతో గ్రామాలలో ప్రస్తుతం ప్రజాప్రతినిధులుగా ఉన్న ఎంపీటీసీలకు సర్పంచుల బాధ్యతను బదిలాయించాలని తీర్మానించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సంగెం శ్రీనివాస్ అధ్యక్షతన సోమవారం సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాలలో ప్రజాపాలన కోసం సర్పంచ్‌ల పదవీకాలం పూర్తి కావడంతో ఆ బాధ్యతను ఎంపీటీసీలకు బదలాయించాలని ఎంపీటీసీలు ఎంపీపీ దృష్టికి తీసుకురావడంతో ఏకగ్రీవంగా తీర్మానించారు. అబ్బాపూర్(ఎం) నుంచి నాగేపూర్ వరకు నిర్మించిన సెంట్రల్ లైటింగ్ పనిచేయడం లేదని నాణ్యత లోపం వల్లనే ఫలితం లేకుండా పోయిందని ట్రాన్స్‌కో, ఆర్అండ్‌బీ ఏఈని ఎంపీపీ శ్రీనివాస్ నిలదీశారు. గత ప్రభుత్వ రైతుబంధు, రైతుబీమా పథకాలను కొనసాగించాలని ఇప్పటివరకు 3 ఎకరాల 11 గుంటల వరకు ఉన్న రైతులకు రైతుబంధు వచ్చిందని మిగతా రైతులకు వెంటనే వచ్చేలా చూడాలని తీర్మానించారు. నాళేశ్వర్ నుంచి నిజామాబాద్ వరకు గతంలో డబుల్ రోడ్డు నిర్మిస్తున్నామని చెప్పి సింగిల్‌రోడ్డు నిర్మిస్తున్నట్లు ఆర్అండ్‌బీ అధికారులు చెప్పడం విడ్డూరమని అసంతృప్తి వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని క్లస్టర్ ఆరోగ్య కేంద్రంలో గైనకాలజిస్ట్ లేకపోవడం వలన ప్రసూతి మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎంపీటీసీ సతీష్ సభాదృష్టికి తీసుకురావడంతో వెంటనే అపాయింట్మెంట్ చేయాలని తీర్మానించారు. అలాగే ఆసుపత్రి స్థలం కాపాడేందుకు ఎంపీపీ శ్రీనివాస్ కృషి చేయడం పట్ల సభ్యులు అభినందించారు. బినోల పిహెచ్‌సీకి 108 అందుబాటులో ఉంచాలని ఎంపిటిసి కృష్ణమోహన్ తెలిపారు. అనంతరం గత 8 సంవత్సరాలుగా ఎంపీడీవోగా విధులు నిర్వహించి బదిలీపై కామారెడ్డికి వెళ్తున్న సాజిద్ అలీని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ధన్వాల్, ఎంపిటిసిలు మీనా, రాధా, సాయిలు, మండల అధికారులు పాల్గొన్నారు.



బదిలీపై వెళ్తున్న ఎంపీడీవోను సన్మానిస్తున్న పలువురు

దోమల బెడదతో రోగాల బారిన ప్రజలు

- బిజెపి ఫ్లోర్ లీడర్ జివి నరసింహారెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలో దోమల బెడదతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారని బిజెపి ఫ్లోర్‌లీడర్ జివి నరసింహారెడ్డి అన్నారు. పట్టణ అధ్యక్షుడు ద్యాగ ఉదయ్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. గత రెండునెలలుగా పట్టణంలో పారిశుధ్యం పడకేసిందని మున్సిపల్ పరిధిలోని పలు కాలనీలో ప్రజలు తీవ్రంగా దోమల బెడద ఎదుర్కొంటూ అనేకమంది రోగాల బారిన పడుతున్నారని మున్సిపల్ అధికారులు కాలనీలవైపు కనీసం కన్నెత్తి చూడడం లేదని దోమల పిచికారీ గానీ దోమల ఫాగింగ్ చేయించడం లేదని మండిపడ్డారు. రెండు నెలల నుంచి పాలకవర్గం లేకపోయినా జిల్లా కలెక్టర్ కనీసం ఒక్కసారి కూడా మున్సిపల్ మీటింగ్ నిర్వహించలేదని, ఇంతవరకు ఒక్కసారి కూడా మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించలేదని తెలిపారు. ప్రజలు పడుతున్న ఇబ్బందులను గమనించి ఇకనైనా జిల్లా పాలనాధికారి మున్సిపల్ అధికారులను ఆదేశించి దోమల బారి నుంచి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాల్సిన బాధ్యత కలెక్టర్‌పై ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. సమావేశంలో బీజేపీ నాయకులు ఆకుల శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి పులి యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నరసింహారెడ్డి

కృష్ణవేణి ఉన్నత పాఠశాల విద్యార్థుల ఘనత

నవతెలంగాణ-ముప్కాల్

మండల కేంద్రంలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాల విద్యార్థులు అబాకస్, వేద గణితం పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కోట ప్రవీణ్ తెలిపారు. శనివారం నిర్మల్ జిల్లా కేంద్రంలో జరిగిన విశ్వం ఎడ్యుటెక్ ల్యాబ్స్ ఆధ్వర్యంలో ముప్కాల్ కృష్ణవేణి ఉన్నత పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని అన్నారు. మరో నలుగురు విద్యార్థులు జిల్లా స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి కన్సోలేషన్ బహుమతులు గెలుపొందినట్టు వివరించారు. ఈ సందర్భంగా సోమవారం ఉదయం పాఠశాల ఆవరణలో గెలుపొందిన విద్యార్థులకు, వారివారి తల్లిదండ్రుల సమక్షంలో బహుమతులను అందజేశారు. రాష్ట్రస్థాయిలో పోటీపడే విద్యార్థులకు ఈ నెల 25వ తేదీన హైదరాబాద్‌లో జరిగే అంతర్ రాష్ట్ర అబాకస్, వేద గణిత పోటీలలో పాల్గొంటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కోట ప్రవీణ్, వైస్ ప్రిన్సిపాల్ రాజేందర్ చవాన్, అబాకస్, వేదగణిత ఉపాధ్యాయులు ప్రసన్న, మౌనిక, గౌతమి, స్వర్ణలత, డైరెక్టర్లు నర్సయ్య, రాజేందర్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రిష్ణవేణి పాఠశాల విద్యార్థులు

మాస్ కమ్యూనికేషన్ విభాగంలో ఇద్దరికి డాక్టరేట్



డాక్టరేట్‌కు ఎంపికైన వ్యక్తులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ మాస్ కమ్యూనికేషన్ విభాగం నుంచి ఇద్దరు పరిశోధక విద్యార్థులకు డాక్టరేట్‌ను సోమవారం ప్రదానం చేశారు. పరిశోధక విద్యార్థి మహమ్మద్ సాగీరుద్దీన్ రోల్ ఆఫ్ ఉర్దూ న్యూస్ పేపర్ క్రియేటింగ్ అవేర్నెస్ ఆన్ స్టేట్ గవ్నమెంట్ వెల్ఫేర్ స్కీమ్స్ అమంగ్ ముస్లిం మైనారిటీస్ ఏ కేస్ స్టడీ ఇన్ హైదరాబాద్ సిటీ ఇన్ తెలంగాణ స్టేట్ అనే అంశంపై ఇఫ్లూ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రాజారామ్ పర్యవేక్షణలో పరిశోధన సాగించి పరిశోధన గ్రంథాన్ని సమర్పించారు. అదే విధంగా పరిశోధక విద్యార్థి శ్రీకాంత్ శ్రీ రాముల, రోల్ ఆఫ్ సోషల్ మీడియా ఇన్ సోషల్ అండ్ పొలిటికల్ మూమెంట్స్ స్టడీ ఆఫ్ తెలంగాణ మూమెంట్ అనే అంశంపై ఇఫ్లూ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రాజారామ్ పర్యవేక్షణలో పరిశోధన సాగించి పరిశోధన గ్రంథాన్ని సమర్పించారు. ఇద్దరు పరిశోధక విద్యార్థుల బహిరంగ వైవా కార్యక్రమానికి ఎక్స్టర్నల్ ఎగ్జామినర్‌గా ఉస్మానియా యూనివర్సిటీ జర్నలిజం విభాగం నుంచి డాక్టర్ టి.సతీష్ హాజరై ఇరువురు సిద్ధాంత గ్రంథాల పట్ల సంతృప్తి పొందారు. ఈ కార్యక్రమానికి సోషల్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ ఘంటా చంద్రశేఖర్, మాస్ కమ్యూనికేషన్ విభాగాధిపతి డాక్టర్ పి.శాంతాబాయి, మాస్ కమ్యూనికేషన్ విభాగం అధ్యాపకులు డాక్టర్ టి.మోహన్, డాక్టర్ ఈ శ్రీనివాస్‌గౌడ్, ఇతర పరిశోధక విద్యార్థులు అభినందించారు.



చిన్నారులకు విటమిన్ ఏ మందును వేస్తున్న టీచర్లు

అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు 'విటమిన్ ఏ' పంపిణీ

నవతెలంగాణ-మోపాల్

మండలంలోని కులాస్‌పూర్ గ్రామంలో స్థానిక అంగన్వాడీ కేంద్రంలో పది నెలల పిల్లల నుంచి ఐదు సంవత్సరాల పిల్లల వరకు విటమిన్ ఏ మందును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ రజిత మాట్లాడుతూ.. చిన్నపిల్లల్లో విటమిన్ లోపాలను సరిదిద్దడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని, ఖచ్చితంగా 10 నెలల నుంచి ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరూ ఈ మందును తీసుకోవాలని ఆమె కోరారు. కార్యక్రమంలో ఈనెల 12 నుంచి 20 వరకు ఉంటుందని గ్రామంలోని చిన్న పిల్లలందరి తల్లిదండ్రులు దీని సద్వినియోగం చేసుకునే విధంగా చూడాలని ఆమె కోరారు. కార్యక్రమంలో ఆశావర్కర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణకు కేసీఆర్ అన్యాయం చేసిండు..

- కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేసిన కాంగ్రెస్ నాయకులు



దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-మోపాల్

కృష్ణాజలాల విషయం లో తెలంగాణకు అన్యా యం చేసింది కేసీఆర్ అని, ఆంధ్ర నాయకులతో కుమ్మక్కై, కృష్ణా జలాలను ఆంధ్రా కు తరలించిన దౌర్భాగ్యు డు కేసీఆర్ అని కిసాన్ ఖేత్ జిల్లా అధ్యక్షుడు ముప్ప గంగారెడ్డి అన్నారు. సోమవారం మోపాల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ముప్ప గంగారెడ్డి మాట్లాడుతూ.. అధికార దాహంతో రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి వేల కోట్లకు పడగలెత్తాడని ఆయన లాగానే అల్లుడు, కొడుకు కూడా నీచమైన రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. కొత్త ప్రభుత్వం ఏర్పడి కనీసం వంద రోజులు పూర్తి కాకుండానే విమర్శలు చేస్తున్నాడని, ప్రతిపక్షం అంటే హుందాగా ఉండాలని ప్రభుత్వానికి గౌరవప్రదమైన సూచనలు చేయాలి తప్ప చిల్లర రాజకీయాలు చేయవద్దని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సాయిరెడ్డి, మాజీ ఎంపీపీ యాదగిరి, టిపిసిసి డెలిగేట్ శేఖర్‌గౌడ్, సతీష్‌రెడ్డి, సవీన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గురుకుల ఉపాధ్యాయుల పదోన్నతులు చేపట్టాలి

నవతెలంగాణ-నవీపేట్

గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలు చేపట్టకుండా నూతన నియామకాలు చేపట్టడాన్ని నిరసిస్తూ నవీపేట్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల ఉపాధ్యాయులు నిజామాబాద్ జిల్లా కేంద్రంలో సోమవారం ప్లకార్డులు పట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. సీనియర్ ఉపాధ్యాయులకు పదోన్నతులు ఇవ్వకుండా ఫిబ్రవరి 14వ తేదీన నియామక ఉత్తర్వులు ఇవ్వడం వలన పదివేల మంది ఉపాధ్యాయులు జీవితాలు నష్టపోతారని జీవో 317 సమస్యకు పరిష్కార మార్గదర్శకాలు ఇవ్వాలని లేనియెడల పెద్దఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



వవవవవవవ

పారిశుధ్య వారోత్సవాల్లో భాగంగా అవగాహన



మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి మున్నీనాయక్

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని నీలా గ్రామపంచాయతీ పరిధిలో సోమవారం ప్రత్యేక పారిశుధ్య వారోత్సవాల్లో భాగంగా గ్రామంలో ప్రజలకు ప్రత్యేక అధికారి మున్నీనాయక్ సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, ప్రతి ఒక్కరూ ఇంకుడు గుంతలు నిర్మించుకొని పరిసరాల పరిశుభ్రతను పాటించాలన్నారు. మురికి కాలువలు లేని ప్రతి ఒక్కరూ ఇంకుడు గుంతను నిర్మించుకోవాలని ఆయన సూచించారు. ఇంకుడు గుంతల వలన పరిసరాలు శుభ్రంగా ఉండడంతో పాటు, భూగర్భజలాలు పెరిగే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి బి.రాణి, కారోబార్ రమేష్, క్షేత్ర సహాయకులు నారాయణ, అంగన్‌వాడీలు రాజ్యశ్రీ, పర్వవ, స్రవంతి, వైద్య సిబ్బంది ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- జిల్లా జెడ్పీ చైర్మన్ డి.విఠల్‌రావు




మొక్కలకు నీరు పోస్తున్న జెడ్పీ చైర్మన్

నవతెలంగాణ-మాక్లూర్

ప్రతి ఒక్కరూ గ్రామాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా జెడ్పీ చైర్మన్ డి.విఠల్‌రావు తెలిపారు. సోమవారం మండలంలోని డీకంపల్లి గ్రామంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, డ్రైనేజీలలో మురికినీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, తాగునీరు కలుషితం కాకుండా ట్యాంక్‌లను శుభ్రపరుచుకోవాలని గ్రామ పంచాయతీ అధికారులను ఆదేశించారు. గ్రామస్థులు సైతం తమ ఇంటిచుట్టూ శుభ్రంగా ఉండేలా చూడాలని తెలిపారు. అనంతరం మండలంలోని ముల్లంగి, బొంకన్‌పల్లి గ్రామాల లిఫ్ట్ పనులను పరిశీలించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి ముతన్నా, ఎంపీడీఓ క్రాంతి, ప్రజాప్రతినిధులు, నాయకులు, పంచాయతీ సిబ్బంది, యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సొసైటీ ఇంఛార్జి చైర్మన్ బాధ్యతల స్వీకరణ



బాధ్యతలు స్వీకరించిన అశోక్

నవతెలంగాణ-మాక్లూర్

మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘం ఇంఛార్జి చైర్మన్‌గా భూరోల్ల అశోక్ సోమవారం బాధ్యతలను స్వీకరించారు. మాజీ చైర్‌పర్సన్ గోపు లక్ష్మి అనివార్య కారణాల వల్ల డిసెంబర్ 28, 2023న రాజీనామా చేయడంతో సోమవారం స్థానిక సొసైటీ డైరెక్టర్లు తీర్మానం చేయడంతో ఇంఛార్జి బాధ్యతలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు, సొసైటీ కార్యదర్శి సంతోష్, హెడ్‌క్లర్క్ విజయ్ కుమార్, సిబ్బంది నవీన్ తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న అధికారులకు సన్మానం

నవతెలంగాణ-ఆర్మూర్


అధికారులను సన్మానిస్తున్న పలువురు

రానున్న పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా అధికారుల బదిలీల్లో భాగంగా తహసీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న డిప్యూటీ తహసీల్దార్ బి.విజయ్‌కాంత్‌రావు ఆదిలాబాద్ జిల్లాకు, ఎన్నికల విభాగం డిప్యూటీ తహసీల్దార్ కే.ఏ.మాజీద్ జగిత్యాల జిల్లాకు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా సోమవారం పట్టణ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీకాంత్, కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో షికారి రాజు, తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ తహసీల్దార్‌కు సన్మానం

నవతెలంగాణ-మోపాల్


తహసీల్దార్‌ను సన్మానిస్తున్న పలువురు

మండల కేంద్రంలోని డిప్యూటీ తహసీల్దార్ మునీరుద్దీన్ నిర్మల్ జిల్లాకు బదిలీ అయిన సందర్భంగా సోమవారం రిలీవ్ అయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో, మండల సిబ్బంది కలిసి మునీరుద్దీన్‌ను ఘనంగా సన్మానించి వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. మునిరుద్దీన్ ఇంకా మంచి స్థాయికి రావాలని ఇంకా ప్రమోషన్లతో ముందు ముందు ఉన్నత స్థాయిలో నిలబడాలని ఆయన కోరారు.

ఘనంగా మార్కండేయ జయంతి

- ఘనంగా వేడుకలు

నవతెలంగాణ-విలేకరుల బృందం

జక్రాన్‌పల్లి : మండలంలోని తొర్లికొండ గ్రామంలో మార్కండేయ జయంతి సందర్భంగా పద్మశాలి సంఘం-2 ఆధ్వర్యంలో మార్కండేయ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం సత్యనారాయణ పూజ, అన్నదానం చేపట్టారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం మండలాధ్యక్షులు, మాజీ సర్పంచ్ శ్రీపతి శేఖర్, పద్మశాలి సంఘం సభ్యులు భూమిక, నట్రాజ్ సైవే రమేష్ ప్రసాద్, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

డిచ్‌పల్లి : డిచ్‌పల్లి, ఇందల్‌వాయి మండలాల్లోని ఆయా గ్రామాలు, ఖిల్లా డిచ్‌పల్లి, ఘన్పూర్, మిట్టాపల్లి, బర్ధిపూర్, రాంపూర్, యానంపల్లి, దూస్‌గాం, గన్నారం, అమ్రాన్‌పల్లి తదితర గ్రామాల్లో పద్మశాలి సంఘాల ఆధ్వర్యంలో మార్కండేయ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ఏర్గట్ల : మార్కండేయ జయంతిని పురస్కరించుకుని ఏర్గట్ల, గుమ్మిర్యాల గ్రామాల్లో పద్మశాలి కుల సంఘాల ఆధ్వర్యంలో మార్కండేయ జయంతిని నిర్వహించారు. మార్కండేయ విగ్రహాలతో శోభాయాత్ర చేపట్టారు. కార్యక్రమంలో గుమ్మిర్యాల్ పద్మశాలి సంఘం సభ్యులు చిలుక తుకారం, మారుతి, శ్రీనివాస్, దయానంద్, రమేష్, ఏర్గట్ల పద్మశాలి సంఘం సభ్యులు పాల్గొన్నారు.


ఏర్గట్ల: మార్కండేయ జయంతి వేడుకల్లో గ్రామస్తులు

ముప్కాల్ : మండల కేంద్రంలోని పద్మశాలి సంఘం (మూడు పంథలు) సంయుక్తంగా కలిసి మార్కండేయ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా శ్రీ భక్త మార్కండేయ స్వామి శోభాయాత్రను చేపట్టారు. స్థానిక హనుమాన్ మందిరం నుంచి చేపట్టి పద్మశాలి సంఘం భవనంలో భక్తుల మధ్య మార్కండేయ భగవంతుణ్ణి ప్రతిష్టించారు. అనంతరం భక్తులు భగవంతునికి యజ్ఞం, పూజలు నిర్వహించారు. పూజ కార్యక్రమాల్లో భాగంగా భక్తుల సౌకర్యం కోసం అన్నదాన సత్రం ఏర్పాట్లు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమం విజయవంతం చేసినందుకు సంఘం పెద్దలు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం మూడు పంతల అధ్యక్షులు చిల్క గోపాల్, అధ్యక్షులు బ్రహ్మదండి చిన్నయ్య, అధ్యక్షులు చిల్క సుదర్శన్‌తో పాటు బాల్కొండ ఉమ్మడి పద్మశాలి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ జోగు నర్సయ్య పద్మశాలి సంఘం మండలాధ్యక్షులు బ్రహ్మదండి లింగం, పద్మశాలి సంఘం సహాయ కార్యదర్శి గురుడు దయానంద్, మూడు పంతల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి : మండలంలోని ఉప్లూర్‌లో ఓం పద్మశాలి మొదటి సంఘం ఆధ్వర్యంలో పద్మశాలీయుల కుల ఆరాధ్య దైవమైన శ్రీ భక్త మార్కండేయ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సంఘం భవనంలో సంఘం సభ్యుల సమక్షంలో భక్త మార్కండేయ మహర్షి చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కుల బంధవులందరిలో ఐక్యతను, సంఘటిత శక్తిని, అన్ని రంగాలలో అభివృద్ధిని సాధించుటకు సర్వ శక్తులు ప్రసాదించాలని మృత్యుంజయుడైన భక్త మార్కండేయుడిని ప్రార్థించారు. అనంతరం సంఘం సభ్యుల కుటుంబీకులకు అన్నవితరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పద్మశాలి యువజన విభాగం జిల్లా కార్యదర్శి యెనుగందుల శశిధర్, సంఘం అధ్యక్షులు అలిశెట్టి అరవింద్, కార్యదర్శి నాగుల ప్రసాద్, ఉపాధ్యాక్షులు జింధం శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు, సంఘ గౌరవ సభ్యులు యెనుగందుల జనార్ధన్, జింధం మల్లేష్, దైవశెట్టి అంజయ్య, సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.


కమ్మర్‌పల్లిలో...

15న సేవాలాల్ మహారాజ్ జయంతి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నగారా భేరి లంబాడీ హక్కుల పోరాట సమితి, గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 15న సేవాలాల్ మహారాజ్ 285 జయంతి వేడుకలను నిర్వహించనున్నట్టు నగారా భేరి లంబాడీ హక్కుల పోరాట సమితి, గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు పరశురామ్, జైత్రమ్ రాథోడ్ సోమవారం తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సుందర్ నాయక్, రాందాస్ నాయక్, రాజేష్ రాథోడ్, వినోద్ నాయక్, పీర్ సింగ్ కైలాష్ నాయక్, రవి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

సిద్దులగుట్టపై ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని నవనాథ సిద్దులగుట్టపై సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివాలయంలో అభిషేకాలు, రామాలయం, దత్తాత్రేయ, అయ్యప్ప, దుర్గామాత, ఏకశిల స్తంభం వద్ద గల హనుమాన్ ఆలయాలలో భక్తులు పోటెత్తారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సుమన్, పీసీ గంగారెడ్డి, గంగా కిషన్, అయ్యప్ప శ్రీనివాస్, మీనా చందు పాల్గొన్నారు.

దిక్సూచి బ్రోచర్ ఆవిష్కరణ

నవతెలంగాణలి-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ నగరంలోని ఖలీల్‌వాడిలో గల రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో ఆర్యవైశ్య గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దిక్సూచి అనే కార్యక్రమాన్ని ఈ నెల 18న నిర్వహించనున్నట్టు ఆర్యవైశ్య గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ అధ్యక్షులు కుకూట్ల నవీన్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ గందె శ్రీనివాస్ తెలిపారు. సోమవారం కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు వారి భవిష్యత్తు ప్రణాళికను ఏ విధంగా రూపకల్పన చేసుకోవాలని, చేసుకున్న ప్రణాళిక ప్రకారం వారు ఎంచుకున్న లక్ష్యాలను ఏ విధంగా సాధించాలనే అంశంపై ప్రముఖ వ్యక్తిత్వ నిపుణులు వివరిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో విద్యార్థులు తల్లిదండ్రులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సభ్యులు తాటిపాముల బాలకృష్ణ, చకినం అమర్నాథ్, సరప్ శ్రీకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణికి 78 ఫిర్యాదులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 78 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్ చిత్రామిశ్రా, డీఆర్డీఓ చందర్, డీపీఓ జయసుధకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రమాదం అంచున ప్రయాణం


ట్రాక్టర్‌పై ప్రమాదకరంగా ప్రయాణిస్తున్న పలువురు

నవతెలంగాణ-సదాశివనగర్

అసలే 44వ జాతీయ రహదారి. పెద్దపెద్ద లారీలు, ఇతర వాహనాలు వేగంగా దూసుకెళ్తుంటాయి. అలాంటి రోడ్డుపై ఎలాంటి రక్షణ లేకుండా ట్రాక్టర్ ట్రాలీపై పలువురు సోమవారం ప్రమాదకరంగా ప్రయాణించారు. సదాశివనగర్ నుంచి నిజామాబాద్ వెళ్లే దారిలో జాతీయ రహదారిపై ఇలా ప్రమాదకరంగా ప్రయాణించారు. ట్రాక్టర్ డ్రైవర్‌లు ఇలాంటి వాటిని ప్రోత్సహించొద్దని, ప్రమాదవశాత్తు ఏదైనా ఘటన చోటు చేసుకుంటే పెనుప్రమాదం వాటిల్లే అవకాశం ఉంటుందని వాహనదారులు పేర్కొంటున్నారు. అధికారులు అవగాహన కల్పించాలని కోరుతున్నారు.

ఎలక్ట్రానిక్ మీడియా కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందల్‌వాయి మండల ఎలక్ట్రానిక్ మీడియా నూతన కార్యవర్గాన్ని సోమవారం మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఎన్నుకున్నారు. అనంతరం మండలాధ్యక్షులుగా దేగం నర్సయ్య, ప్రధాన కార్యదర్శి కాటిపల్లి మధుసూదన్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా పి.రవి, సంయుక్త కార్యదర్శిగా వైకుంఠంలతో పాటు కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి చేస్తామని, తమపై ఎంతో నమ్మకంతో ఎన్నుకున్న ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

ఘనంగా ఎమ్మెల్యే భూపతిరెడ్డి జన్మదిన వేడుకలు


డిచ్‌పల్లి: కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే దంపతులు


మోపాల్‌లో...

నవతెలంగాణ-విలేకరుల బృందం

డిచ్‌పల్లి : నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి జన్మదిన వేడుకలతో పాటు షష్టిపూర్తి వేడుకలను సోమవారం ఘనంగా నాయకులు, కార్యకర్తల నడుమ అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. ఇందల్‌వాయి మండల కేంద్రంలోని టోల్‌ప్లాజా వద్ద కేక్ కట్ చేసి, డిచ్‌పల్లి మండలంలోని ధర్మారం(బి) గ్రామ శివారులోని పీహెచ్‌ఎర్ కన్వెన్షన్లో ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి దంపతులు భారీ కేక్‌ను కట్ చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యేను పూలమాలలు, పుష్పగుచ్చాలు, శాలువాలతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు రక్తదానం చేశారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో కాంగ్రెస్ నాయకులు తాహెర్బిన్ హందాన్, శేఖర్ గౌడ్, ముప్ప గంగారెడ్డి, మునిపల్లి సాయిరెడ్డి, గడిల రాములు, మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి, అమృతాపూర్ గంగాధర్, మోత్కురి నవీన్‌గౌడ్, పాలసాని శ్రీనివాస్, డెలిగేట్ సుధాకర్, సంతోష్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, ఆశిష్, కర్ర మేహన్, ఎల్‌ఐసి గంగాధర్, డైరెక్టర్ కోరట్‌పల్లి ఆనంద్, కంచెట్టి గంగాధర్, డాక్టర్ షాదుల్లా, ధర్మాగౌడ్, వాసు బాబు, శ్యాంసన్, నవీన్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ తారాచంద్‌నాయక్, మోతీలాల్, హబిబ్, జమీల్‌పాషా, రాములు నాయక్, అయా మండలాల పార్టీ అధ్యక్షులు, సొసైటీ చైర్మన్లు, ప్రజాప్రతినిధులు, జీజీహెచ్ సూపరింటెండెంట్ ప్రతిమారాజ్, డీఆర్డీవో చందర్ నాయక్, ఏడీఏ ప్రదీప్ కుమార్, ఏవో రాంబాబు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు డిచ్‌పల్లి మండల కేంద్రంలోని శ్రీకాశీ విశ్వనాథ ఆలయంలో ఎమ్మెల్యే భూపతిరెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

3 కోట్ల 26 లక్షల రూపాయల పంపిణీ..

నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి జన్మదిన సందర్భంగా సిరికొండ మండల మహిళా సమాఖ్య సభ్యులకు బ్యాంకు ద్వారా మంజురైన రూ.3 కోట్ల 26లక్షల చెక్కును సోమవారం అందజేశారు.

మోపాల్ : మండల కేంద్రంలో రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్.భూపతిరెడ్డి 60వ జన్మదిన వేడుకలను కిసాన్‌ఖేత్ జిల్లా అధ్యక్షుడు ముప్పగంగారెడ్డి, మండలాధ్యక్షుడు సాయిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అలాగే కస్తూర్బా బాలికల హాస్టల్‌లో పండ్లు పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులతో కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా ముప్ప గంగారెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆయురారోగ్యాలతో ఉండాలని ఇంకా ఎన్నో ఉన్నత పదవులు పొందాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో డిసిసి సెక్రెటరీ వేల్మా భాస్కర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ యాదగిరి, శేఖర్ గౌడ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

భీంగల్ రూరల్ : నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.ఆర్ భూపతిరెడ్డి 60వ పుట్టినరోజు సందర్భంగా భీంగల్ పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బాల్కొండ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాగేంద్రబాబు భీంగల్ మండల కాంగ్రెస్ నాయకుడు వాక మహేష్, చరణ్, రాకేష్ నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

రూరల్ ఎమ్మెల్యేకు సన్మానం..

కంఠేశ్వర్ : నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే ఆర్.భూపతిరెడ్డి జన్మదినం సందర్భంగా బిసి ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో శాలువా, పూల బొకేతో సోమవారం ఘనంగా సన్మానించారు.

కార్యక్రమంలో బిసి ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్‌కుమార్, ఉపాధ్యక్షులు జె.శ్రీనివాస్, గౌరవ సలహాదారులు రమణ స్వామి, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

రైల్వే సమస్యలు విస్మరిస్తే ప్రజాగ్రహం తప్పదు

నవతెలంగాణ-బోధన్

బోధన్ నియోజకవర్గం లోని రైల్వే సమస్యలను కేంద్ర ప్రభుత్వం విస్మరిస్తే ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని విద్యార్థి సంఘం నాయకులు హెచ్చరించారు. సోమవారం బోధన్ పట్టణంలోని రాకాసిపేట్ రైల్వేస్టేషన్ వద్ద వారు నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. ఎడపల్లి, శక్కర్‌నగర్ రైల్వేస్టేషన్లను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసినా.. జిల్లా ఎంపీ ధర్మపురి అరవింద్ నోరు మెదపడం లేదన్నారు. నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో రైల్వే డబ్లింగ్, నూతన రైల్వే లైన్ల ఊసే లేదన్నారు. ఎన్నికల్లో నిజాంషుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తానని చెప్పి ఇచ్చిన హామీని విస్మరించారన్నారు. మళ్ళీ లోక్‌సభ ఎన్నికలు రావడంతో బోధన్ పర్యటనకు వచ్చారన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించకపోతే ప్రజలు అడుగడుగునా అడ్డుకుంటారని, నిలదీస్తారని హెచ్చరించారు. నిరసనలో జునైద్ అహ్మద్, రాంచందర్, సంజీవ్ పటేల్, శివకుమార్, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

వసంత పంచమి వేడుకలు

నవతెలంగాణ-బోధన్



మండలంలోని పెంటా ఖుర్దు క్యాంప్ గ్రామంలో బుధవారం 14వ తేదీన వసంత పంచమి పురస్కరించుకుని సరస్వతి దేవి జన్మదినం సందర్భంగా గ్రామంలోని మేధా సరస్వతి ఆలయంలో ఘనంగా వసంత పంచమి కార్యక్రమాల నిర్వహణకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తుల సౌకర్యార్థం తాగునీటి సౌకర్యం, టెంట్‌లు ఏర్పాటు చేస్తున్నారు. వసంత పంచమి సందర్భంగా ఉదయం నుంచే ఆలయంలో ప్రత్యేక పూజలు, హెూమాలు నిర్వహిస్తున్నామని, అలాగే భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం చేపడుతున్నామని ఆలయ కమిటీ నిర్వాహకులు, గ్రామ పెద్దలు తెలిపారు.

తుది దశకు ఈవీఎంల ఎఫ్‌ఎల్‌సి ప్రక్రియ

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ


అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

జిల్లా కేంద్రంలోని వినాయక్‌నగర్‌లో గల ఈవీఎం గోడౌన్‌లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ఫస్ట్ లెవెల్ చెకింగ్ (ఎఫ్ఎల్‌సి) ప్రక్రియ తుది దశకు చేరుకుంది. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు క్రమం తప్పకుండా ప్రతిరోజూ ఈవీఎం గోడౌన్‌ను సందర్శించి ఎఫ్ఎల్‌సి ప్రక్రియను పరిశీలిస్తున్నారు. సోమవారం కలెక్టర్ ఎఫ్ఎల్‌సి ప్రక్రియను నిశితంగా పరిశీలన జరిపారు. గడిచిన వారం రోజుల నుంచి నిర్విరామంగా ఈ ప్రక్రియ కొనసాగుతుండగా, ఇప్పటివరకు ఎన్ని ఈవీఎంల ప్రాథమిక పరిశీలన పూర్తి చేశారు. ఇంకెన్ని ఈవీఎంల పరిశీలన జరపాల్సి ఉంది. తదితర వివరాల గురించి కలెక్టర్ సంబంధిత ఎన్నికల విభాగం అధికారులను అడిగి తెలుసుకున్నారు. మొత్తం 2904 బ్యాలెట్ యూనిట్లు, 2014 కంట్రోల్ యూనిట్లు, 2345 వీ.వీ.ప్యాట్‌లకు గాను ఆదివారం నాటికే బీ.యులు 57శాతం, సీ.యులు 74శాతం, వివి.ప్యాట్లు 58శాతం ప్రాథమిక పరిశీలన పూర్తయ్యిందని అధికారులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. మరో రెండు రోజుల్లో ఎఫ్.ఎల్.సి ప్రక్రియను పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎఫ్ఎల్‌సి ముగిసిన వెంటనే గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పనితీరును ప్రయోగాత్మకంగా పరిశీలించేందుకు వీలుగా ర్యాండమ్ పద్ధతిన మాక్‌పోల్ నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. పూర్తి పారదర్శకంగా వ్యవహరిస్తూ, నిబంధనలు తు.చ తప్పకుండా పాటించాలని, ఓటింగ్ యంత్రాల విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కలెక్టర్ వెంట జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారిణి కృష్ణవేణి, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, సాత్విక్, సంతోష్, విజయేందర్ సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.



కలెక్టరేట్ ముందు ధర్నా చేస్తున్న ఏఐటీయూసీ నాయకులు

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ధర్నా

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ (మున్సిపల్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్) ఆధ్వర్యంలో నిజామాబాద్ కలెక్టరేట్ ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.ఓమయ్య మాట్లాడుతూ.. నగరపాలక సంస్థలో పనిచేస్తున్న పర్మినెంట్ కార్మికులకు గత అక్టోబర్ నెలలో రావలసిన సరెండర్ లీవ్ డబ్బులు నేటికీ ప్రభుత్వం చెల్లించలేదని, బకాయిలో ఉన్న పిఆర్సి ఏరియర్స్ డబ్బులు, డిఏ ఏరియర్స్ డబ్బులు చెల్లించాలని, పదవీ విరమణ పొందిన కార్మికులకు రావలసిన గ్రాట్యూటీ, రిటైర్మెంట్ బెనిఫిట్స్ త్వరగా చెల్లించాలని జిల్లా కలెక్టర్‌కి వినతిపత్రం అందజేసి చర్చించారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్, డిటిఓతో, ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌తో మాట్లాడి త్వరగా ఇప్పించే ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారన్నారు. కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి పి.నర్సింగరావు, నాయకులు నరసమ్మ చిన్నుబాయి, రాజేందర్, బిక్షపతి, సాయిలు, గంగారాం కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థినుల మరణాలపై సిట్టింగ్ జడ్జిచే విచారణ జరపాలి

- వైష్ణవి కుటుంబానికి న్యాయం చేయాలి :కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జాన్‌వెస్లీ, స్కైలాబ్ బాబు

నవతెలంగాణ-సూర్యాపేట

రాష్ట్రంలో సంక్షేమ హాసళ్ల, గురుకుల పాఠశాలలో జరుగుతున్న విద్యార్థినుల మరణాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జాన్‌వెస్లీ, స్కైలాబ్‌బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సూర్యాపేటలోని ఇమాంపేట గురుకుల కళాశాలలో మృతిచెందిన వైష్ణవి కుటుంబానికి న్యాయం చేయాలన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ కాలనీలోని వైష్ణవి కుటుంబాన్ని కేవీపీఎస్ రాష్ట్ర బృందం పరామర్శించింది. విద్యార్థిని మృతికి సంబంధించిన వివరాలను తల్లిదండ్రులతో మాట్లాడి తెలుసుకుంది.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గురుకుల కళాశాలలో వైష్ణవి మృతిపై అనేక అనుమానాలు ఉన్నాయన్నారు. ఉరేసుకుందని పాఠశాల ప్రిన్సిపాల్, హాస్టల్ సిబ్బంది చెబుతున్నారు కానీ.. విద్యార్థిని శరీరంపై గాయాలు ఎలా అయ్యాయని ప్రశ్నించారు. కలెక్టర్, ఎస్పీ చొరవ తీసుకొని విద్యార్థిని గదిని, గురుకుల కళాశాలను సందర్శించేందుకు తల్లిదండ్రులకు, సామాజిక సంఘాల నాయకులకు అవకాశం కల్పించాలని కోరారు. వైష్ణవి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలన్నారు. స్పష్టమైన ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు.

సూర్యాపేటలో గురుకుల విద్యార్థిని, భువనగిరిలో సంక్షేమ హాస్టల్‌లో విద్యార్థినుల మరణాలపై సమగ్ర వివరాలు తెలియాలంటే సిట్టింగ్ జడ్జిచే సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. ఎస్పీ, కలెక్టర్ ఇప్పటివరకు వైష్ణవి కుటుంబాన్ని పరామర్శించక పోవడం సరికాదన్నారు. విద్యార్థినుల ఆత్మహత్యలపై ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ బృందంలో కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతివేల మాణిక్, జిల్లా కార్యదర్శి కోట గోపి, అధ్యక్షులు మర్రి నాగేశ్వరరావు, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎల్గూరి గోవింద్, రాష్ట్ర నాయకులు బొట్ల శేఖర్, పల్లెర్ల లలిత, దేవదానం, అశోక్, సుభాష్, కొతారి నర్సింహులు, నాయకులు నందిగామ సైదులు, టేకుల సుధాకర్, వెంకటరమణ, భాగ్యమ్మ దుర్గయ్య తదితరులు ఉన్నారు.

రూ.469 కోట్లకు పెరిగిన ఎయిర్టెల్ పేమెంట్స్ బ్యాంక్ క్యూ3 ఆదాయం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బ్యాంకింగ్ లైసెన్స్తో విస్తృతంగా పనిచేస్తున్న భారతదేశంలోని ఏకైక లాభదాయక బహుళ-విభాగం ఫిన్ఎస్ఎయిర్ టెల్ పేమెంట్స్ బ్యాంక్ 2023 డిసెంబర్ 31తో ముగిసిన మూడవ త్రైమాసికానికి ఏకీకృత ఫలితాలను ప్రకటించింది. పటిష్ఠమైన ప్రగతిని చూస్తున్న బ్యాంకు ఆదాయంరూ.469 కోట్లుగా ఉంది. గతేడాది ఇదే కాలంతో పోల్చితే ఇది 47 శాతం అధికం. నికర లాభం రూ.11 కోట్లు. గతేడాది ఇదే కాలంతో పోల్చితే ఇది 120శాతం అధికం. ఫలితాలపై ఎయిర్టెల్ పేమెంట్స్ బ్యాంక్ ఎండీ, సీఈఓ అనుబ్రత బిశ్వాస్ మాట్లాడుతూ... సేవింగ్స్ బ్యాంక్ ఖాతా, డెబిట్కార్డ్, ఫాస్టాగ్ సహా తాము అందిస్తున్న సురక్షితమైన తమ ఇతర డిజిటల్ ఉత్పత్తులకు ఖాతాదారుల నుంచి డిమాండ్ పెరగడం ద్వారా తాము మరో త్రైమాసికంలో స్థిరమైన, పోటీతత్వ వృద్ధిని నమోదు చేశామన్నారు. బ్యాంకుగా తాము చేసే ప్రతి పనికి నిబంధనల అనుసరణ అనేది పునాదిరాయిగా నిలుస్తోందన్నారు. భారతదేశంలో ఏకైక లాభదాయక ఫిన్టెక్గా తాము కొనసాగేందుకు ఇది సాయపడుతోందని తాము విశ్వసిస్తున్నామన్నారు.

కుటుంబం అంటే ఎలా ఉండాలో ది మార్వెల్స్‌లో చూడొచ్చు

- నియా డకోస్టా

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ముగ్గురు అసాధారణ సూపర్హీరోలు ఒకచోట చేరి కుటుంబంగా ఎలా ఉండాలో నేర్చుకోవడం చుట్టూ ది మార్వెల్స్ కథ తిరుగుతుందని దర్శకుడు నియా డకోస్టా తెలియజేశారు. ఇది ఫిబ్రవరి 7 నుంచి డిస్నీ ప్లస్ హాట్ స్టార్ ప్రసారం అవుతోంది. బాక్సాఫీస్ వద్ద 2019లో ఘన విజయం సాధించిన కెప్టెన్ మార్వెలు సీక్వెల్గా తెరకెక్కించిన ఇందులో కరోల్ డాన్వర్స్ బ్రీ లార్సన్ నటించిన సరికొత్త అధ్యాయాన్ని ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులను పరిచయం చేసింది. ది మార్వెల్స్ టోనాలిటీ గురించి దర్శకురాలు నియా డకోస్టా మాట్లాడుతూ.. ముగ్గురు హీరోలు తమ స్థలాలను మార్చుకోబో తున్నారు. ఇది అస్తవ్యస్తంగా, గజిబిజిగా ఉంటుంది. నేను వారి వ్యక్తిగత పాత్రల ద్వారా దీన్ని ప్రతిబింబించాలని కోరుకున్నాను. కాబట్టి మీరు కెప్టెన్ మార్వెల్ నుంచి పొందే హాస్యం మిస్ మార్వెల్ నుంచి మీరు పొందే హాస్యం కన్నా భిన్నంగా ఉంటు ందన్నారు. ఎందుకంటే 30ఏళ్ల వయసున్న శరీరంలో 63ఏళ్ల వ్యక్తి ఒకరని, మరొ కరు 16ఏళ్ల వ్యక్తి ఉన్నారని మీకు తెలుసన్నారు. జెర్సీ సిటీకి చెందిన వృద్ధురాలు ఆమె విగ్రహంతో తిరుగుతుంటుందన్నారు. తాను నిజంగా అక్కడ ఉన్నవన్నీ, దాని ద్వారా, అలాగే, అన్ని పాత్రలను అనుసంధానం కావడం, వారి ముగ్గురి మధ్య సంబంధానికి నిజంగా ముఖ్యమైనదని నిర్ధారించుకోవా లనుకున్నానన్నారు. ది మార్వెల్స్ జావే ఆష్టన్, గ్యారీ లూయిస్, సియో-జున్ పార్క్, జెనోబియా ష్రాఫ్, మోహన్ కపూర్, సాగర్ షేక్, శామ్యూల్ ఎల్. జాక్సన్ కూడా నటించారు.

6వ పశు వికాస్ దినోత్సవంలో 1 లక్ష కు పైగా పశువులకు చికిత్స

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

భారతదేశంలోని ప్రముఖ ఎన్‌బిఎఫ్‌సీలలో ఒకటైన ఎస్ఎంఎఫ్‌జీ ఇండియా క్రెడిట్ కో. లిమిటెడ్ (గతంలో ఫులర్టన్ ఇండియా క్రెడిట్ కో. లిమిటెడ్), తమ 6వ పశు వికాస్ డే (పీవిజీ)ని నిర్వహించింది. దేశంలో ఒకే రోజు నిర్వహించిన అతిపెద్ద పశు సంరక్షణ శిబిరమిది. ఈ శిబిరాలను 14 రాష్ట్రాల్లోని 460o ప్రదేశాలలో ఏకకాలంలో నిర్వహించారు మరియు 1 లక్షకు పైగా పశువులకు అవసరమైన ఆరోగ్య సంరక్షణ సేవలను అందించారు. భారతదేశంలో, 8 కోట్ల కంటే ఎక్కువ కుటుంబాలు నేరుగా పాడి పరిశ్రమతో సంబంధం కలిగి ఉన్నాయి మరియు శ్రామిక శక్తిలో 70% కు మహిళలు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ మహిళల కృషిని స్మరించుకునేందుకు, 6వ పశు వికాస్ దినోత్సవాన్ని 'పాడిపరిశ్రమలో మహిళలు' నేపథ్యం తో వేడుక చేసుకున్నారు. ఈ కార్యక్రమం ఈఎస్‌జీ ఫ్రేమ్‌వర్క్‌లోని 'సామాజిక' కోణాన్ని ప్రతిబింబిస్తుంది, లింగ వైవిధ్యం యొక్క ప్రాముఖ్యతను, సామాజిక ఉద్ధరణలో జోడించటాన్ని నొక్కి చెబుతుంది.

వాట్సాప్‌లో సురక్షితమైన మెసేజ్ అనుభవాలకు 9 మార్గాలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సురక్షితమైన ఇంటర్నెట్ డే సందర్భంగా వాట్సాప్ సురక్షితమైన మెసేజ్ అనుభవాన్ని నిర్ధారించడానికి 9 మార్గాలు ఉన్నాయని తెలుసుకోవడం ముఖ్యం. ముందుగా, మీ ఖాతా ని రక్షించుకోవడానికి టూ- స్టెప్ వర్ఫికేషన్ని వాడాలని, అలాగే, ఎప్పుడూ అధికారిక యాప్నే వాడాలని నిపుణులు చెపుతున్నారు. సందేశాలు అదృశ్యం అయ్యే ఎంపికలతో సున్నితమైన సమాచారాన్ని భద్రపర్చుకోవాల్సిన అవసరం వుంటుందని, ముఖ్యంగా చాట్ లాక్తో మీ అత్యంత వ్యక్తిగత సమాచారాన్ని భద్రపరుచుకోవాలని సూచించారు. మీ గ్రూప్ లేదా సంఘానికి మీరు ఉత్తమ ఎడ్మిన్గా ఉండాలని, స్కాంలు, స్పామ్ల నుంచి రక్షించుకోవాలని, తెలియని కాలర్స్ని సైలెన్స్లో పెట్టుకోవడం ఉత్తమమని తెలిపారు. నమ్మదగ్గ వారి దగ్గర మాత్రమే పరికరాన్ని లింక్ చెయ్యాలని, ప్రైవసీ చెక్అప్ని తీసుకోవాలని కోరారు.

మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనమివ్వాలి

తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమ

16న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని పిలుపు

నవతెలంగాణ-ఆమనగల్



మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా ఆమనగల్ పట్టణంలోని విద్యావనరుల కేంద్రంలో సోమవారం మధ్యాహ్న భోజన కార్మికుల ప్రత్యేక సమావేశంలో ఆమె మాట్లాడారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 16న దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సమ్మెలో అందరూ భాగస్వాములై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్మికుల హక్కులను కాలరాసే విధంగా కేంద్రం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలన్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రయివేట్ స్వచ్ఛంద సంస్థలకు అప్పగించే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. నూతన విద్యా విధానం-2022 చట్టాన్ని రద్దు చేయాలని కోరారు. మధ్యాహ్న భోజనానికి సంబంధించి గుడ్లకు అదనంగా బడ్జెట్ కేటాయించి, వంటకు సరిపోయే సిలిండర్లు, సరుకుల కొనుగోలుకు సబ్సిడీ రుణాలు అందజేయా లన్నారు. రాజకీయ వేధింపులు, అక్రమ తొలగింపులు అరికట్టాలన్నారు. వంట షెడ్లు, వంట పాత్రలు, కాటన్ దుస్తులు, సామాజిక భద్రతతో పాటు ప్రమాద బీమా, పీఎఫ్, ఈఎస్ఐ తదితర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షులు స్వప్న, రాష్ట్ర నాయకులు ఆంజనేయులు, ప్రజాసంఘాల నాయకులు కాస్గుల వెంకటయ్య, పిప్పళ్ల శివశంకర్, మండల అధ్యక్షులు పద్మ, గోజీ, లక్ష్మమ్మ, అలివేలు, ఆమనగల్, కడ్తాల్ మండలాల మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

పాడి పరిశ్రమను ఆదుకోవాలి : ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వ్యవసాయానికి అనుబంధ రంగంగా ఉన్న పాడి పరిశ్రమను ప్రభుత్వం ఆదుకోవాలని మండలిలో ఎమ్మెల్సీ టి జీవన్‌రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.సోమవారం శాసన మండలిలో ప్రత్యేక ప్రస్తావన సందర్భంలో ఆయన ఈ అంశంపై మాట్లాడారు.గత ప్రభుత్వం లీటరుకు రూ. 4 చొప్పున రైతులకు ఇవ్వాల్సిన ప్రోత్సాహాన్ని చెల్లించలేదని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల పాడి రైతులు ఆశగా ఎదురు చూస్తున్నారని తెలిపారు. ఆ పరిశ్రమకు ఉచిత విద్యుత్ సౌకర్యం కూడా కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

విమానాశ్రయంలో ప్రొటోకాల్ సమస్య..: తాతా మధు

ఎయిర్‌పోర్టులో ఎమ్మెల్సీలకు ప్రొటోకాల్ అమలు కావటం లేదని బీఆర్ఎస్ సభ్యుడు తాతా మధు సభ దృష్టికి తీసుకొచ్చారు. జీఎంఆర్‌వారే ఆ ప్రొటోకాల్ ఇచ్చేటట్టుగా ఆదేశించాలని కోరారు. అలాగే పాలేరు రిజర్వాయర్‌లో నీటి మట్టం తగ్గిందనీ, దీంతో తాగు, సాగునీటికి సమస్య వాటిల్లే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్య పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టాలని కోరారు.

బీసీ ప్రస్తావన ఏది? : ఎగ్గె మల్లేశ్

బీసీ బంధు, బీసీలకు ఆర్థిక సాయం తదితర అంశాలపై బడ్జెట్‌లో లేదనీ, వాటిని ఇప్పుడిస్తున్నారా? లేదా? స్పష్టం చేయాలని ఎమ్మెల్సీ ఎగ్గె మల్లేశ్ ప్రభుత్వాన్ని కోరారు. గొర్రెల పంపిణీ, కుల గణనపై కూడా స్పష్టత ఇవ్వాలని కోరారు. వీటిపై మంత్రి దామోదర రాజనర్సింహా సమాధానమిస్తూ సభ్యులడిగిన విషయాలను సంబంధిత మంత్రుల దృష్టికి తీసుకెళ్తానని హామీనిచ్చారు.

హరీశ్ కాంగ్రెస్‌లోకి వస్తే దేవాదాయశాఖ ఇస్తాం

- కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు 25 మంది ఎమ్మెల్యేలతో కాంగ్రెస్‌పార్టీలోకి వస్తే, ఆయన్ని దేవాదాయశాఖకు మంత్రిని చేస్తామని కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం అసెంబ్లీ లాబీల్లో ఆయన మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. రైట్ పర్సన్ ఇన్ రాంగ్ పార్టీ' అని హరీశ్‌రావును ఉద్దేశించి అన్నారు. బీఆర్ఎస్‌లో ఉంటే హరీశ్‌రావుకు ఎలాంటి ప్రయోజనం లేదనీ, ఆయన కాంగ్రెస్‌లోకి వస్తే తీసుకుంటామని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో చేసిన పాపాలు కడుక్కోవడానికి

ఆయనకీ మంత్రి పదవి ఉపయోగపడుతుందని అన్నారు. తాము బీఆర్ఎస్‌కు చెందిన హరీశ్‌రావు, కడియం శ్రీహరిలా జీ హుజూర్ బ్యాచ్ కాదనీ, పదవుల కోసం పాకులాడబోమన్నారు. తామెప్పుడూ ప్రజల కోసం, ప్రజల మధ్యే ఉండేవాళ్లమనీ, తెలంగాణ ఉద్యమ సమయంలో పదవులను వదులుకున్నామని గుర్తుచేశారు. బీఆర్ఎస్ దిగజారిన రాజకీయాలు మానుకోవాలనీ, వారు కాంగ్రెస్ పార్టీలో చీలిక తీసుకురావాలని చూస్తున్నారని ఆరోపించారు. గతంలో కాంగ్రెస్‌కు ప్రతిపక్ష హోదా లేకుండా చేసి, అప్పటి సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని నాశనం చేశారని విమర్శించారు. తెలంగాణను పునర్నిర్మించుకొనే బాధ్యత ఇప్పుడు కాంగ్రెస్ భుజస్కంధాలపై ఉందన్నారు. నల్గొండలో బీఆర్ఎస్ సభకు జనం వచ్చే అవకాశమే లేదని, అది అట్టర్ ఫ్లాప్ అవుతుందని జోస్యం చెప్పారు. మాజీ మంత్రి కేటీఆర్‌కు దమ్ముంటే పార్టీని నడపాలని సవాలు విసిరారు.

అసెంబ్లీలో చర్చించాక జీవో 46 రద్దుపై నిర్ణయం :సీఎం రేవంత్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అసెంబ్లీలో చర్చించిన తర్వాతే జీవో నెం.46 రద్దుపై నిర్ణయం తీసుకుంటామని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. సాధ్యాసాధ్యాలపై సోమవారం హైదరాబాద్‌లో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఇప్పటికే ఎంపిక ప్రక్రియ పూర్తయిన పోస్టులతో పాటు, కొత్త పోస్టుల నోటిఫికేషన్‌పై ముందుకెళ్లేందుకు చేపట్టాల్సిన చర్యలపై సీఎంకు అధికారులు పలు సూచనలు చేశారు. గత ప్రభుత్వం 2022 మార్చిలో పోలీసు నియామకాలకు నోటిఫికేషన్ చేసింది. ఈ నోటిఫికేషన్ కు సంబంధించి 15,750 పోస్టులకు 2023 అక్టోబర్ 4న ఎంపిక ప్రక్రియ పూర్తయింది. కోర్టు కేసుతో నియామకాలు పెండింగ్‌లో ఉండగా, ఇటీవల ఎంపిక ప్రక్రియ పూర్తయిన పోస్టులకు నియామక పత్రాలు అందించవచ్చని హైకోర్టు తీర్పు నిచ్చిం ది. ఈ నేపథ్యంలో ఎంపిక ప్రక్రియ పూర్తయిన 15,750 పోస్టులకు నియామక పత్రాలు అందించడం తప్ప వేరే మార్గం లేదని అడ్వకేట్ జనరల్, అధికారులు. సీఎంకు సూచించారు. కొత్త నోటిఫికేషన్లకు జీవో 46 వర్తింపజేయకుండా సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని వారు సీఎంకు సూచించారు.

ఇండ్లను కూల్చివేయడం ఫ్యాషన్‌గా మారింది !

- స్థానిక సంస్థల అధికారులపై కోర్టు వ్యాఖ్యలు

న్యూఢిల్లీ : బుల్డోజర్లతో అక్రమంగా ఇళ్లను కూల్చివేయడం ఈ మధ్య ఫ్యాషన్‌గా మారిందంటూ మధ్యప్రదేశ్ హైకోర్టు వ్యాఖ్యానించింది. అక్రమ ఇళ్ల కూల్చివేతకు సంబంధించిన కేసు విచారణ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేస్తూ సంబంధిత మున్సిపల్ అధికారులపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించింది. పిటిషనర్‌కు నష్టపరిహారంగా లక్షరూపాయిలు చెల్లించాలని తీర్పు ఇచ్చింది. ఉజ్జయిని మున్సిపల్ కార్పొరేషన్ (యుఎంసి) అనుసరించాల్సిన విధి విధానాలను సక్రమంగా అనుసరించకుండానే తన ఇళ్లను కూల్చివేసిందని, ఇందుకు తనకు నష్టపరిహారం ఇప్పించాలంటూ పిటిషనర్ రాధా లాంగ్రీ కోర్టును ఆశ్రయించారు. ఈ కేసును విచారించిన జస్టిస్ వివేక్ రూయిసా తీర్పునిస్తూ, చట్టప్రకారం ఇళ్లకూల్చివేతకు అనుసరించాల్సిన పద్ధతులేవీ చేపట్టకుండానే ఇళ్లను కూల్చివేయడమనేది స్థానిక యంత్రాంగానికి, స్థానిక సంస్థలకు ఒక ఫ్యాషన్‌గా మారిందని వ్యాఖ్యానించింది. ఈ విషయం అనేకసార్లు కోర్టు దృష్టికి వచ్చిందని చెప్పారు.

తెలంగాణ యువత పొట్టగొట్టొద్దు.. : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఆంధ్రా ప్రాంతానికి చెందిన వారికి ఉద్యోగాలిచ్చి తెలంగాణ యువత పొట్టగొట్టొద్దని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కారుణ్య నియామకం కింద ఆంధ్రాకు చెందిన వ్యక్తిని మున్సిపల్ శాఖలో నియమించటాన్ని ఆమె సోమవారం శాసనమండలిలో తప్పుబట్టారు. ఈ మేరకు సభలో వాయిదా తీర్మానమిచ్చారు. దీంతోపాటు గంజాయి అక్రమ రవాణా అంశంపై కూడా కవిత మండలిలో మాట్లాడారు.

భారీ ఎత్తున అదనపు ఎస్పీలు, డీఎస్పీల బదిలీలు

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి -హైదరాబాద్

రాష్ట్రంలో భారీ ఎత్తున అదనపు ఎస్పీలు, డీఎస్పీలను బదిలీ చేస్తూ సోమవారం అర్ధరాత్రి ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. 39మంది అదనపు ఎస్పీలు, 110 మంది డీఎస్పీలు బదిలీ అయినవారిలో ఉన్నారు. సాధారణ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఈ బదిలీల పరంపర కొనసాగుతున్నట్టు తెలిసింది. ఈ విధంగానే ఇన్స్‌పెక్టర్లు, ఎస్ఐల బదిలీలను కూడా త్వరలో చేయబోతున్నట్టు సమాచారం.

పారిశ్రామిక గ్రామీణ బంద్‌కు మద్దతు : ఐద్వా

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద, ప్రజావ్యతిరేక కార్పొరేట్ విధానాలకు నిరసనగా ఈ నెల 16న జరగనున్న పారిశ్రామిక, గ్రామీణ బంద్‌కు అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) మద్దతు ప్రకటిస్తున్నదని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్ అరుణజ్యోతి, మల్లు లక్ష్మి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నదని తెలిపారు. ప్రభుత్వ రంగసంస్థలను కారుచౌకగా ప్రయివేటుపరం చేస్తున్నదని పేర్కొన్నారు. ఎల్ఐసీ, జీఐసీ, బ్యాంకులు, సింగరేణి, రైల్వేలన్నింటిని అమ్ముతున్నదని విమర్శించారు. పెట్రోల్ ఉత్పత్తులపైన 34శాతం పన్నులు పెంచటం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పని ప్రదేశాల్లో మహిళల రక్షణకోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రభుత్వం విస్మరిస్తున్నదని పేర్కొన్నారు.

సేవాలాల్ జయంతోత్సవాల పోస్టర్ అవిష్కరణ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

బంజారాల ఆరాధ్యుడు, గొప్ప సంఘసంస్కర్త, పోరాటయోధుడు సేవాలాల్ జయంతోత్సవాలను గురువారం నుంచి ఈనెల 20 వరకు నిర్వహించనున్నామని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం ధర్మానాయక్, ఆర్ శ్రీరాంనాయక్ తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సంబంధిత పోస్టర్‌ను వారు ఆవిష్కరించారు. కార్యక్రమంలో సేవాలాల్ సేన రాష్ట్ర నాయకులు కళ్యాణ్ నాయక్, గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు ఆర్ పాండు నాయక్, ఆంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీరాం నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై రెండు నెల్లు గడుస్తున్నా ఇంతవరకు గిరిజన శాఖ మంత్రిని నియమించ కుండా కాలయాపన చేస్తున్నదని విమర్శించారు. ఏడాది కాలంగా గిరిజన సంక్షేమ శాఖలో అనేక సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయని చెప్పారు. ఆ శాఖ మంత్రి లేకుండా ఇప్పటివరకు సేవాలాల్ జయంతి జరగలేదని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా తండాలు, గిరిజన కాలేజీలు, హాస్టళ్లలో ఆయన జయంతోత్సవాలు జరగనున్నాయనీ, ప్రభుత్వం ఆ రోజును సెలవు దినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రస్థాయిలో సేవాలాల్ ఉత్సవ కమిటీని ఏర్పాటు చేయాలని కోరారు. వాటి నిర్వహణకు రూ.20 కోట్లు విడుదల చేస్తూ తక్షణం జీవో జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వమే అధికారికంగా బంజారా భవన్‌లో జయంతోత్సవాలను నిర్వహించాలని డిమాండ్ చేశారు.

మురళీధర్ రాజీనామాకు ఆమోదం

- కొత్త ప్రతిపాదనకు ఆదేశం ..
- సర్కారు జీవో జారీ

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

రాష్ట్ర సాగునీరు ఆయకట్టు అభివృద్ధి శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ సి. మరళీధర్‌రావు చేసిన రాజీనామాను సర్కారు ఆమోదించింది. ఈమేరకు సోమవారం ఆ శాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా ఉత్తర్వులు జారీచేశారు. అలాగే ఈఎన్సీ జనరల్ పోస్టు నియామకానికి కొత్త ప్రతిపాదన పంపాలని ఈఎన్సీ(పరిపాలన) అనిల్‌కుమార్ కు జీవో ద్వారా ఆదేశాలు ఇచ్చారు. వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ నేపథ్యంలో ఈఎన్సీ జనరల్ పోస్టు భర్తీకి మరింత సమయం పట్టే అవకాశముందని ఆ శాఖ అధికారవర్గాలు చెప్పాయి.

ఏపీ, కర్ణాటక నీటి చౌర్యాన్ని సమిష్టిగా అడ్డుకుందాం

- అనుమతి లేకుండా నిర్మిస్తున్న ప్రాజెక్టులపై వాస్తవాలు చెప్పాలి : ఎంఐఎం శాసనసభాపక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కృష్ణా బేసిన్లో ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల నీటి చౌర్యాన్ని అడ్డుకునేందుకు అన్ని పార్టీలు కలిసికట్టుగా పోరాడాల్సిన అవసరముందని ఎంఐఎం శాసనసభా పక్షనేత అక్బరుద్దీన్ ఒవైసీ అన్నారు. కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డ్(కేఆర్ఎంబీ) పరిధిలోని సాగునీటి ప్రాజెక్టులపై సోమవారం అసెంబ్లీలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ అనంతరం జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు. ఏపీ నిర్మిస్తున్న రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్, కర్ణాటక తుంగభద్రమీద కడుతున్న ప్రాజెక్టులను అడ్డుకోకుంటే తెలంగాణకు తీవ్ర నష్టం జరుగుతుందని ఆయన ఈ సందర్భంగా ఆందోళన వ్యక్తం చేశారు. వర్షాలు సమృద్ధిగా కురిసిన సమయాల్లోనే నీటి పంచాయతీలు జరుగుతున్నాయనీ, వర్షాభావ పరిస్థితుల్లో తెలంగాణకు చుక్క నీరు రాదని వాపోయారు.గతంలో జరిగిన పొరపాట్లు పునరావృతం కాకుండా కృష్ణా వాటర్ డిస్ప్యూట్ ట్రిబ్యూనల్ (కేడబ్ల్యూడీటీ)లో బలమైన వాదనలు వినిపించి రెండు రాష్ట్రాలు అక్రమంగా నిర్మిస్తున్న ప్రాజెక్టులను అడ్డుకోవడంతో పాటు రాష్ట్రానికి రావాల్సిన వాటాను దక్కించుకోవాలని సూచించారు. సాగునీటి విస్తీర్ణం, జనాభా, పరివాహక ప్రాంతం తదితర అంశాల ప్రకారం పంపకాలు జరగాలన్నారు. కృష్ణా బేసిన్లో 16, గోదావరి బేసిన్లో 10 అనుమతులు, నీటి కేటాయింపులు లేకుండా నిర్మిస్తున్న ప్రాజెక్టులకు సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ) అభ్యంతరం చెప్పిందని గుర్తు చేశారు.

'గురుకుల' ఆత్మహత్యలపై అసెంబ్లీలో చర్చించాలి

- వరుస ఘటనలపై సీఎం స్పందించాలి: డాక్టర్ ఆర్ఎస్. ప్రవీణ్‌కుమార్
- దామోదరం సంజీవయ్య సంక్షేమ భవన్ వద్ద ధర్నా



నవతెలంగాణ-బంజారాహిల్స్

వసతి గృహాల్లో విద్యార్థినుల వరుస ఆత్మహత్యలకు ప్రభుత్వం బాధ్యత వహించాల ని, అసెంబ్లీలో చర్చించాలని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ డిమాం డ్ చేశారు. హైదరాబాద్‌లోని దామోదరం సంజీవయ్య సంక్షేమ భవన్ వద్ద సోమవారం బీఎస్పీ ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగానే విద్యాసంస్థ ల్లో చదువుతున్న 60 లక్షల మంది పేద విద్యా ర్థులు బాల్యంలోనే సమాధులయ్యే పరిస్థితి ఏర్ప డిందన్నారు. విద్యార్థినుల వరుస ఆత్మహత్యల పై సీఎం ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నిం చారు. మృతుల తల్లిదండ్రులు రోడ్డుపై బైటా యించి ధర్నా చేస్తున్నా ప్రభుత్వ స్పందించక పోవడం సిగ్గుచేటన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖలకు మంత్రులను నియమించి, విద్యార్థినుల కుటుంబాలకు రూ.కోటి ఎక్స్‌గ్రేషి యా, ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమండ్ చేశారు. ఆధిపత్య వర్గాల పిల్లలు చదివే అంత ర్జాతీయ స్థాయి పాఠశాలల్లో వందమంది విద్యా ర్థులకు ఒక సైకాలజిస్టు ఉంటారని.. పేద విద్యార్థులు చదివే విద్యాలయాల్లో కౌన్సెలర్లను ఎందుకు నియమించడం లేదని ప్రశ్నించారు. గురుకులాలు జైలుకన్నా దారుణంగా తయార య్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభు త్వ హయాంలో విద్యార్థులకు మెస్‌చార్జీలు పెం చుతామన్న హామీ ప్రకటనలకే పరిమితమైంద ని.. కొత్త ప్రభుత్వమూ అలాగే మోసం చేస్తోంద న్నారు. గురుకులాల ఉద్యోగులకు వేతనాలు రాక పోవడం శోచనీయమన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖలకు మంత్రులను ఎం దుకు కేటాయించలేదని ప్రశ్నించారు. డబ్బున్న శాఖలకే మంత్రులను కేటాయిస్తారా అని నిలదీ శారు.ప్రభుత్వం ఆరు గ్యారంటీల హామీల కంటే సంక్షేమ గురుకులాల్లో చదివే పేద బిడ్డల ప్రాణాలకు గ్యారంటీ ఇవ్వాలని కోరారు. రాష్ట్రం లో విద్యార్థినుల వరుస ఆత్మహత్యలపై ప్రభు త్వం సమగ్ర విచారణ జరిపించి బాధ్యులను శిక్షించాలని డిమాండ్ చేశారు. ఎంపీఎఫ్ జాతీయ కన్వీనర్ ఆర్. వెంకటొరెడ్డి మాట్లాడు తూ..విద్యార్థినుల ఆత్మహత్యలన్నీ ప్రభుత్వ హతలుగానే భావించాలన్నారు. సంక్షేమ గురు కులాలు, వసతి గృహాలపై ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న బడ్జెట్, ఖర్చు చేస్తున్న నిధులపై సోషల్ ఆడిట్ జరపాలని డిమాండ్ చేశారు. ధర్నాలో బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్ ఆర్య, నాయకులు రుద్రవరం సునీల్, చరణ్ దాస్, లింగం, ప్రవీణ్ పాల్గొన్నారు.

అలరించిన కల్చరల్ ఫెస్టివల్ ..

హైదరాబాద్ జిందాబాద్ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో నిర్వహణ



నవతెలంగాణ-హైదరాబాద్

హైదరాబాద్ జిందాబాద్ ఆధ్వర్యంలో రవీంద్ర భారతి మెయిన్ హాల్లో కల్చరల్ ఫెస్ట్ 2024 ప్రేక్షకులను అలరించింది. ఈ కల్చరల్ ఫెస్ట్ లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ ప్రభుత్వ భాషా, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ మాట్లాడుతూ హైదరాబాదు సంస్కృతీ, సంప్రదాయాలను ప్రతిబింబించేలా హైదరాబాద్ జిందాబాద్ నిర్వహించిన ఈ కల్చరల్ ఫెస్ట్ అభినందనీయమన్నారు. గత ఐదు సంవత్సరాలుగా హైదరాబాద్ జిందాబాద్ ప్రతి సంవత్సరం కల్చరల్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నదని అదే ఒరవడిలో ఈ సంవత్సరం హైదరాబాద్ సంస్కృతిపై నిర్వహించటం సంతోషకరమని అన్నారు. ఈ కల్చరల్ ఫెస్ట్ నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందించామని, భవిష్యత్తులో కూడా ఇలాంటి కళా రూపాల ప్రదర్శనకు మా సహకారం తప్పకుండా ఉంటుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం సాంస్కృతీ రంగ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ కలిగి ఉన్నదని అన్నారు. ఈ కల్చరల్ ఫెస్టివల్ లో ఖవ్వాలి, గజల్స్, దేశభక్తి, మత మతసామరస్యం ప్రబోధించే కళారూపాల తో పాటు కేరళ సాంప్రదాయ నృత్యం, పేరడీ గురుస్వామి, మెజీషియన్ చొక్కాపు వెంకటరమణ, మిమిక్రీ కళాకారుడు మల్లం రమేష్ లాంటి ప్రముఖ కళాకారుల కళారూపాలు ప్రదర్శించటం అభినందనీయమని అన్నారు.

హైదరాబాద్ జిందాబాద్ ప్రధాన కార్యదర్శి వీరయ్య మాట్లాడుతూ హైదరాబాద్ జిందాబాద్ పర్యావరణ సమస్యలపై ప్రముఖ పర్యావరణవేత్తలతో కలిసి గత 8 సంవత్సరాలుగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నదని అన్నారు. పర్యావరణం పై అవగాహన కల్పించేలా విజ్ఞానదాయకమైన ఎగ్జిబిషన్ ను రూపొందించి, అనేక విద్యాసంస్థలలో, కాలనీలలో ప్రచారాన్ని నిర్వహిస్తున్నదని చెప్పరు. పేదలకు వైద్యం అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో హైదరాబాద్ జిందాబాద్ బాధ్యతగా నగరంలో వివిధ ప్రాంతాల్లో మెగా మెడికల్ క్యాంపులను నిర్వహించి, ఉచిత వైద్య సేవలందిస్తున్నని అన్నారు. హైదరాబాద్ జిందాబాద్ ఆధ్వర్యంలో ఉచిత బిపి - షుగర్ వైద్య శిబిరాన్ని గత 88 నెలలుగా నిరంత రాయంగా నిర్వహిస్తున్నదని అన్నారు.

కల్చరల్ ఫెస్టివల్‌కు గౌరవ అతి థులుగా సీనియర్ మూవీ నటులు ఘర్షణ శ్రీనివాస్, టిఎస్ఆర్టిసి డివిజనల్ మేనేజర్ కిరణ్ రెడ్డి, ఎల్ఐసి ఆఫీసర్ సుబ్రహ్మణ్యం, ఇతర ప్రముఖులు హాజరయ్యారు. కల్చరల్ ఫెస్ట్ కు వ్యాఖ్యాత, సమన్వయకర్తగా కళా రత్న మల్లం రమేష్, ఆర్. సైదులు వ్యవహరించారు. ఈ కల్చరల్ ఫెస్టివల్ లో 16 రకాల కళా ప్రదర్శనలు, 170 మంది కళాకారులు ప్రదర్శించారు.

